

రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారిని ఎమ్మెల్సీ పరామర్శ..

నవతెలంగాణ- వెల్దండ

ఆమనగల్లు మండలం చింతపల్లి గ్రామ సమీపంలో రోడ్డు ప్రమాదంలో గాయపడి వెల్దండ మండల కేంద్ర సమీపంలోని యెన్నం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఎంపీపీ అనిత విజయ నాయక్ కుటుంబ సభ్యులను మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి గురువారం మండల నాయకులతో కలసి పరామర్శించారు. ప్రమాదం జరిగిన విషయం తెలుసుకుని ఎమ్మెల్సీ ఆసుపత్రికి చేరుకొని దాదాపు రెండు గంటలపాటు ఎమర్జెన్సీ వార్డులో ఉండి రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఎంపీపీ బంధువులకు దగ్గరుండి డాక్టర్లతో చికిత్స చేయించారు. ఎమ్మెల్సీ వెంట వెల్దండ సింగిల్ విండో వైస్ చైర్మన్ సంజీవ్ యాదవ్ , టిఆర్ఎస్ నాయకులు చిన్న జంగయ్య యాదవ్ తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ
మహబూబ్‌నగర్
1
శుక్రవారం 9 జూన్ 2023

చికిత్స పొందుతూ యువతి మృతి

నవతెలంగాణ-గండీడ్

చికిత్స పొందుతూ యువతి మృతి చెందిన ఘటన మండల పరిధిలోని జంగంరెడ్డిపల్లి లో చోటుచేసుకుంది.ఎస్సై సైదయ్య కథనం ప్రకారం గ్రామానికి చెందిన బోయమోని శ్రీను కూతురు హరిత (16) 7తేదీ నాడు కడుపునొప్పి భరించలేక బాత్రూంలో ఆత్మహత్యయత్నానికి పాల్పడింది.వెంటనే గమనించిన కుటుంబ సభ్యులు 108 లో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.చికిత్స పొందుతూ గురువారం మృతి చెందింది.తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

అభివృద్ధి దిశగా పాలమూరు

- పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన
- మున్సిపల్ ఐటీ శాఖల మంత్రి కేటీఆర్
- కాంగ్రెస్ ను నమ్మితే నట్టేట మునిగినట్టే
- రెండు నెలల్లో కార్వేనకు నీళ్లు తెస్తాం
- 90 వేల ఓట్లతో లక్ష్మారెడ్డి ని గెలిపించండి

నవ తెలంగాణ
మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఒకప్పుడు మహబూబ్‌నగర్ అంటే మైగ్రేషన్ అని,ఇప్పుడు మహబూబ్‌నగర్ అంటే ఇరిగేషన్ అని ఐటీ, పరిశ్రమల మంత్రి కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. హైదరాబాద్ మారింది వాస్తవం కాదా? 24 గంటల కరెంటు ఉండడం వాస్తవం కాదా..? ఈ తొమ్మిదేళ్లలో ఎక్కడి నుంచి ఎక్కడికి వచ్చాం..? అని కేటీఆర్ ప్రశ్నించారు. ప్రతి జిల్లాలో మెడికల్ కాలేజీ రావడం.. గతంలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో 30శాతంగా ఉన్న ప్రసూతి.. ఇప్పుడు 60శాతానికి వచ్చిన మాట వాస్తవం కాదా? అన్నారు. రియల్ ఎస్టేట్ అప్పుడు ఎంత ఉంది? ఇప్పుడు ఎకరా ఎంత ఉందో తెల్వదా అని ప్రశ్నించారు. గురువారం ఆయన మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని పిల్లలమర్రి రోడ్డులో ఉన్న బాలికల ఐటిఐ కళాశాలలో సెయింట్ ఫౌండేషన్ మరియు శాంతా నారాయణ గౌడ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ నిర్మాణానికి మంత్రి కేటీఆర్, మల్లారెడ్డి, సెయింట్ ఫౌండేషన్ చైర్మన్ బి.వి.ఆర్ మోహన్ రెడ్డితో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ డబ్బులు చాలా మందికి ఉండవచ్చు కానీ.. మంచి చేయాలనే ఆలోచన రావడం గొప్ప విషయమన్నారు. మోహన్‌రెడ్డి ఇక్కడ స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేయడం గొప్ప విషయమంటూ ప్రశంసించారు. సీఎం కేసీఆర్ ప్రభుత్వం వెయ్యి గురుకులాలు ఏర్పాటు చేసిందని, 6లక్షల మంది విద్యార్థులకు అత్యుత్తమ విద్య అందించి, పెద్ద వ్యవస్థల్లో సీట్లు సంపాదిస్తే తమకు ఎంతో ఆనందకరమైన విషయమన్నారు. పరిశ్రమల కల్పనకు ఆ రోజుల్లో రెడ్ టేప్ ఉంటే.. నేడు రెడ్ కార్పెట్ పరుస్తున్నామని తెలిపారు. నైపుణ్యాలను అందిపుచ్చుకుంటే భవిష్యత్ మనదేనన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో పెట్టుబడులు వెల్లువలా వస్తున్నాయని, ఉపాధి అవకాశాలు అంతేలా ఉంటాయన్నారు. అందరూ స్కిల్ సంపాదించాలని సూచించారు. గతంలో పారిశ్రామికవేత్తలు ఇందిరాపార్క్ వద్ద ధర్నా చేసిన దుస్థితి వాస్తవం కాదా? అని గుర్తు చేసిన కేటీఆర్.. ఇప్పుడు పరిస్థితి ఎలా ఉందని ప్రశ్నించారు. రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక,



క్రీడలు, యువజన సర్వీసులు, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి డాక్టర్ వి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ కృష్ణ తుంగభద్ర నదులు ప్రవహిస్తున్నా సమైక్య రాష్ట్రంలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో కనీసం తాగు, సాగు నీరు అందక అన్నదాతలు వలస వెళ్లగా ఉన్నవారికి తిండి లేక అంబలి కేంద్రాలపై ఆధారపడే దుస్థితి ఉండేదని 50 ఎకరాల రైతు కూడా నీళ్ల లేక, ఉన్నా కరెంటు రాక ఉపాధి లేక వలస బాట పట్టాడని అన్నారు. సమైక్య రాష్ట్రంలో పడ్డ కష్టాలకు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో పరిష్కారం లభించిందని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో అన్ని రంగాల్లో ముందుకు పోతున్నామని అన్నారు. ఈ సందర్భంగా సెయింట్ ఫౌండేషన్ మరియు శాంతా నారాయణ గౌడ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 100 రోజుల శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికెట్ల ప్రదానోత్సవంతో పాటు వారిని వివిధ ఉద్యోగాల్లో నియమిస్తూ ఆఫర్ లెటర్ లను మంత్రులు కేటీఆర్, డాక్టర్ వి శ్రీనివాస్ గౌడ్, మల్లారెడ్డి, బీవీఆర్ మోహన్ రెడ్డి చేతుల మీదుగా అందచేశారు. శాంతా నారాయణ గౌడ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ శ్రీహిత, సెయింట్ ఫౌండేషన్ చైర్మన్ బి.వి.ఆర్ మోహన్ రెడ్డి మనవరాలు ప్రతిన్యలను మంత్రి కేటీఆర్ అభినందించారు. మహిళల కోసం నైపుణ్య శిక్షణ కేంద్రం ద్వారా వారికి శిక్షణ ఇవ్వడంతో పాటు ఉద్యోగ అవకాశాలను కూడా కల్పించడంపై అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి, ఎంపీ మన్నె శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యేలు లక్ష్మారెడ్డి, ఆల వెంకటేశ్వర రెడ్డి, గువ్వల బాలరాజు, అబ్రహం, సెయింట్ ఎండీ కృష్ణారెడ్డి, జెడ్పీ చైర్ పర్సన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి, కలెక్టర్ రవి నాయక్ ఎస్పీ కె నరసింహ, కార్పొరేషన్ చైర్మన్లు ఆంజనేయ గౌడ్, వాల్య నాయక్, ఇంతియాజ్, ముడా చైర్మన్ గంజి వెంకన్న, మున్సిపల్ చైర్మన్ కేసీ నర్సింహులు, జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, జిల్లా రైతుబంధు సమితి చైర్మన్ గోపాల్ యాదవ్, గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం చైర్మన్ శాంతన్న యాదవ్, మున్సిపల్ వైస్ చైర్మన్ గణేష్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, టిఆర్ఎస్ నాయకులు శివరాజ్, వినోద్, కరుణాకర్ గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, ఇతర ప్రజా ప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.



కేసీఆర్ పార్లమెంటుకు.. కేటీఆర్ ముఖ్యమంత్రి : మంత్రి మల్లారెడ్డి

జడ్చర్ల : జడ్చర్ల పట్టణంలో ప్రభుత్వం నిర్మించిన డబల్ బెడ్ రూమ్‌ల పంపిణీ కార్యక్రమంలో మంత్రి కేటీఆర్ తో కలిసి పాల్గొన్న మంత్రి మల్లారెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 2024 ఎన్నికలలో ముఖ్యమంత్రి కేసీఆర్ ను ఎంపీగా గెలిపించి దేశ ప్రధానిగా పంపించాలని, ఎమ్మెల్యే కేటీఆర్‌ను రాష్ట్ర ముఖ్యమంత్రి అవుతారని జోస్యం చెప్పారు. ముఖ్యమంత్రి కేసీఆర్ త్వరలోనే మధ్యప్రదేశ్ ఆంధ్రప్రదేశ్ ఇతర రాష్ట్రాల్లో పర్యటిస్తారని 2024లో ఢిల్లీ లాల్ బంగ్లాలో బీఆర్ఎస్ జెండా ఎగరవేస్తామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల శాఖ చైర్మన్ సాయి చందు, జిల్లా కలెక్టర్ రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.



జడ్చర్లను గ్రేడ్ వన్‌గా మారుస్తాం



జడ్చర్ల : ఎన్నికలు దగ్గరకు వస్తున్నాయని కాంగ్రెస్ వాళ్ళను నమ్మితే నట్టేట మునిగినట్టేనని మున్సిపల్ ఐటీ శాఖల మంత్రి కేటీఆర్ అన్నారు. గురువారం జడ్చర్ల పట్టణంలోని ఎర్రకుంటలో నిర్మించిన 560 డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ప్రారంభించి, 5 మంది లబ్దిదీరులకు ఆయన పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రులు మల్లారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, ఎంపి మన్నె శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యేలు లక్ష్మారెడ్డి, ఆల వెంకటేశ్వర్ రెడ్డి, మర్రి జనార్ధన్ రెడ్డి లతో కలిసి మాట్లాడారు. 50 ఏళ్ల రాష్ట్రాన్ని దేశాన్ని పాలించిన కాంగ్రెస్ నాయకులకు ప్రజల అవసరాలు గుర్తుకు రాలేదని పదేళ్ల తెలంగాణలో ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న అభివృద్ధిని చూసి ఇప్పుడు గుర్తుకొస్తుంది అని ప్రశ్నించారు. రాష్ట్రంలో కాళేశ్వరం నీళ్ల అందించామని , పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల భాగంగా నిర్మిస్తున్న కరువేనా ఉదండాపూర్ రిజర్వాయర్ పనులు 90 శాతం పూర్తయ్యా అన్నారు. ప్రతిపక్షాలకు పని లేక అనవసర రాజకీయాలు చేస్తున్నారని ఇప్పుడు ఏం అవసరమని కాంగ్రెస్ వాళ్ల పాదయాత్ర చేస్తున్నారని ప్రశ్నించారు.ఆనాడు కాంగ్రెస్ సన్యాసులకు తాగునీరు ఇవ్వాలన్న సోయి రాలేదని మిషన్ భగీరథ తో నీళ్ల ఇస్తుంటే ఇప్పుడు గుర్తుకొచ్చిందా అని ప్రశ్నించారు. మరో 2 నెలల్లో కర్వెన రిజర్వాయర్ నీటిని తరలించి తీరుతామని అన్నారు. నాడు రాష్ట్రంలో 29 లక్షల మందికి 200రూపాయల పెన్షన్లు ఇస్తే తమ ప్రభుత్వం 46 లక్షల మందికి పెన్షన్లు ఇస్తూ ఏడాదికి 12 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామన్నారు. జడ్చర్లను గ్రేడ్ వన్ మున్సిపాలిటీగా మార్చటమే కాక మున్సిపల్ అభివృద్ధి కి 30 కోట్లు మంజూరు చేస్తామని ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీని నమ్మితే శంకరగిరి మాన్యాలేనని, మళ్లీ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతుబంధుకు రాంరాం ..రైతు భీమకు జైభీం..అంటారని కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఎందుకు ఈ పథకాలు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. పోడు పట్టాలను దశాబ్ది ఉత్సవాల్లోనే అందజేసి పోడు రైతుల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తామన్నారు. జడ్చర్ల నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ముందుకు తీసుకెళుతున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని వచ్చే ఎన్నికలలో 90000 ఓట్ల మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.



అంగన్వాడి సమస్యల పై 16న జీపు జాత

- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

అంగన్వాడీ టీచర్స్ ఆయాల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 16 నుండి రాష్ట్రవ్యాప్త ప్రచారంలో భాగంగా జీపు జాత ప్రారంభిస్తున్నట్లు అంగన్వాడీ టీచర్స్ అండ్ వెల్ పర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి జయలక్ష్మి తెలిపారు. గురువారం సీఐటీయూ కార్యాలయంలో తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సీఐటీయూ అనుబంధం రాష్ట్ర జీపు జాత గోడపత్రికను యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి, సీఐటీయూ రాష్ట్ర భూపాల్, సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దీప్లా నాయక్, కురుమూర్తి ఉమ్మడి జిల్లా నాయకులు పుట్ట ఆంజనేయులు, ఆర్ శ్రీనివాసులు, వీవీ నరసింహ, సీఐటీయూ రాష్ట్ర నాయకులు శ్రీకాంత్ ,సిఐటియూ పట్టణ నాయకులు రాజ్ కుమార్ తదితరులు అంగన్వాడీ యూనియన్ జీప్ జాత గోడ పత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా జయలక్ష్మి మాట్లాడుతూ జూన్ 16న ఆదిలాబాద్ లో జీప్ జాత ప్రారంభమై జులై 10న ఆల్ ఇండియా డిమాండ్స్ డే టెన్ కే వాక్ అనంతరం కలెక్టర్ ఆఫీస్ ల ముందు ధర్నాలో చేపట్టాలని, ఐసిడిఎస్ రక్షణ కోసం, అంగన్వాడీ ఉద్యోగులకు 45వ లేబర్ కాన్ఫరెన్స్ సిఫార్సుల ప్రకారం కనీస వేతనము, పెన్షన్ ,ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు.సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాటిటీ అమలు పరచాలని, ఇతర పెండింగ్ సమస్యలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలని కోరుతూ దేశవ్యాప్తంగా పోరాటాలు ఉధృతం చేయాలని కోరారు. ఆల్ ఇండియా అంగన్వాడీ యూనియన్ పిలుపునిచ్చిందని ఈ పిలుపులో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో జూన్ 9 నుండి 13 వరకు అంగన్వాడీ కేంద్రాల సర్వే, జూన్ 15 నుండి స్థానిక సమస్యల పైన ప్రాజెక్టు సీడీపీఓ లా కు వినతి పత్రాలు ఇవ్వాలని కొరారు. జూన్ 16న ఆదిలాబాద్ లో ప్రారంభమైన జీపు జాత అన్ని జిల్లాలు ప్రాజెక్టులు తిరుగుతూ జాత పర్యటిస్తుందన్నారు. ఈ జాతర సందర్భంగా పెద్ద ఎత్తున అంగన్వాడీ టీచర్లు హెల్పర్లు తమ సమస్యలను జీపు జాత దృష్టికి తేవాలని గుర్తుచేశారు. జూలై 10న పెద్ద ఎత్తున కోరికల దినం పాటించి జిల్లా కలెక్టరేట్లను ముట్టడించాలని ఆమె పిలుపునిచ్చారు. ఇందులో మండల రాజు ,వెంకటస్వామి, జ్యోషి ,చంద్రయ్య, దశరథం, రమేష్, ఆంజనేయులు, రామకృష్ణ, నిక్సన్‌పాల్గొన్నారు

మృతుల కుటుంబలకు అండగా నిలుస్తున్న ఐక్యత ఫౌండేషన్.



వెల్దండ : ఆపద ఉందంటే నేనున్నానని బాధితులకు భరోసా కల్పిస్తు ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలంలో సేవలు కొనసాగుతున్నాయి. వెల్దండ మండల పరిధిలోని ఉబ్బల గట్టు తండా కు చెందిన బొజ్యా నాయక్ అనారోగ్యంతో గురువారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సమకూర్చిన రూ.5 వేల ఆర్థిక సహాయం ఫౌండేషన్ సభ్యులుబిలి గురువారం అందజేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు వెంకట్ నాయక్ , శివ లాల్ నాయక్ , శ్రీను , సేవ్య, గోపియా, తిరుపతి, దేవిలాల్, బాబురావు, దేవ్ పంతుల ,రాజు తో పాటు తదితరులు ఉన్నారు.

సాగునీటి వ్యవస్థ తెలంగాణ రూపాన్ని మార్చింది: మంత్రి

నవ తెలంగాణ వనపర్తి

సాగునీటి వ్యవస్థ తెలంగాణ రూపాన్ని మార్చిందని రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. తెలంగాణ శతాబ్ది ఉత్సవాలలో భాగంగా గురువారం రాత్రి నిర్వహించిన ఊరూరా చెరువు పండుగ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వనపర్తి నల్లచెరువు, తాళ్లచెరువు, అమ్మచెరువు, మర్రికుంట చెరువులపై నిర్వహించిన చెరువుల పండుగలకు మంత్రి నిరంజన్ రెడ్డి హాజరై గంగమ్మ తల్లికి పూజలు చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ దేశంలో 60, 70 ఏళ్లుగా రాష్ట్రాలుగా ఉన్న వాటిని 9 ఏళ్లలో అధిగమించిందన్నారు. నీళ్ల, కరంటు, ఉపాధి, విద్య, వైద్యం తదితర రంగాలలో దేశంలో అగ్రగామిగా నిలిచిందన్నారు. పదేళ్ల పసికూనగా తెలంగాణను మంత్రి అభివర్ణించారు. నల్లచెరువు ఒకప్పుడు దుర్గంధానికి నిలయంగా ఉండేదన్నారు. నిధులు తెచ్చి చెరువును మినీ ట్యాంక్ బండ్ గా తీర్చిదిద్ది సుందరంగా మార్చామన్నారు. కృష్ణా నీళ్లతో నిండుగా నల్లచెరువు దర్శనమిస్తున్నదన్నారు. దీనిని మరింత సుందరంగా తీర్చిదిద్దుకుందామన్నారు. దీంతో పాటు అన్యాక్రాంతం అయిన రాజనగరం అమ్మచెరువు, తాళ్లచెరువు, మర్రికుంటను ఆధునీకరించామన్నారు. గతంలో చెప్పినవిధంగా ఎవరూ ఊహించని విధంగా చెరువులను బాగుచేయడంతో పట్టణంలో బోర్లు రీఛార్జ్ అయ్యాయన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా చెరువుల పండుగ చేసి చెరువుల వద్ద పూజలు చేసుకుంటున్నామన్నారు. సమైక్య పాలనలో నీటి కోసం ఎదుర్కొన్న దుఃఖం మళ్లీ రావద్దని వేడుకుంటున్నామన్నారు. అప్పట్లో నీళ్ల లేక, మేతలకు వలసపోయేది, జీవాలను అమ్ముకునేదన్నారు. మురికినీళ్ల చెరువలలో చేరకుండా నీటి శుద్ధి వ్యవస్థ ఏర్పాటు కోసం ప్రయత్నం చేస్తున్నామన్నారు. అది పూర్తయితే వనపర్తి మరింత సుందరంగా కనిపిస్తుందన్నారు. కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ మాట్లాడుతూ చెరువు అంటేనే జీవితం అన్నారు. వనపర్తి జిల్లాకేంద్రంలో నాలుగు వైపులా నాలుగు చెరువులు ఎంతో అందంగా ఉన్నాయని కొనియాడారు. ప్రజలు ట్యాంక్ బండ్ లను బిజీ జీవితం నుండి ఉపశమనం కోసం వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ లోక్ నాథ్ రెడ్డి, జేసీ వేణుగోపాల్, మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

పల్లె పల్లెలో చెరువుల పండుగ

రాష్ట్ర ప్రభుత్వం ఈ చెరువుల పండగ చేపట్టింది. దీంతో చెరువల వద్ద ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, ప్రజలతో పాటు తమ గ్రామాల్లోని చెరువుల పునరుద్ధరణ కోసం చేపట్టిన మిషన్ కాకతీయతో ఎండాకాలంలోనూ చెరువులు నీటికలతో గలగలలాడుతున్నాయని ఆయా గ్రామాల ప్రజలు అధికారులు ప్రజాప్రతినిధులు సందడి చేసారు. చెరువు కట్టల వద్ద మైసమ్మకు పూజలు చేసి బోనాలు, బతుకమ్మతో ప్రజలు పండగ చేసుకున్నారు.

నవతెలంగాణ-మిడ్జిల్

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ దశాబ్ది ఉత్సవాలకు భాగంగా మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాలలో గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు గురువారం ఊరూరా చెరువుల పండుగ బోనాలు డప్పు వాయిద్యాలతో ఘనంగా నిర్వహించారు. మిడ్జిల్ , వాడ్యాల్ గ్రామాల్లో ఎంపీపీ సుదర్శన్ ,జెడ్పీటీసీ శశిరేఖా బాలు లు గ్రామస్తులతో బోనాలు, బతుకమ్మలు, కోలాటాలు, డప్పు చప్పుళ్లతో ,ఊరేగింపుగా చెఱువు దగ్గర కు పోయి పూజలు నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిషన్ కాకతీయ ద్వారా చెఱువు లో పూడిక తీత కట్ట వెడల్పు చేయడం వల్ల గట్టి ఉండటమే కాకుండా ఎక్కువ నీటిని నిల్వ సామర్థ్యం పెరిగిందనీ గతంలో ఎండాకాలం వచ్చిందంటే చెఱువు లు ఎండిపోయేవి కానీ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత 365 రోజులు నీళ్ళు ఉండేవిధంగా పనులు చేపట్టడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ద్వారా మండలంలోన్ని అన్ని చెరువులు నింపడం జరుగుతుందన్నారు. ప్రజలందరూ కేసీఆర్‌కు అండగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రాజీవ్ రెడ్డి, ఎంపీ డీవో సాయి లక్ష్మి, వివిధ గ్రామాలకు చెందిన ప్రత్యేక అధి కారులు, సర్పంచ్ లు రాధిక వెంకట్ రెడ్డి,మంగమ్మ శ్రీను వాసులు నారాయణరెడ్డి జంగారెడ్డి, రాధిక ప్రతాపరెడ్డి, భాస్కర్ నాయక్, మంజుల భాస్కర్ నాయక్, సంయుక్త రాణి, అత్తర్ బేగం, ఎంపీటీసీలు, జిల్లా నాయకులు సుధా బాల్ రెడ్డి,నాయకులు బాలయ్య, బుచ్చయ్యా,శ్రీనివాసులు కరుణాకర్ రెడ్డి, ప్రదీప్ రెడ్డి,రామకృష్ణ,గోపాల్ ముదిరాజ్, సుకుమార్, వెంకటయ్య మంగళి నర్సింహ,తదితరులు పాల్గొన్నారు.

గండీడ్ :తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గురువారం పల్లె పల్లెలో చెరువుల పండుగ ఘనంగా నిర్వహించారు.గ్రామాల్లోని ఆడపడుచులు బతుకమ్మ,బోనాలతో గ్రామాల నుండి చెరువుల వరకు ర్యాలీ నిర్వహించారు. మండల పరిధిలోని పెద్దవార్వాల్, చిన్నవార్వాల్, కొండారెడ్డిపల్లి, జనంపల్లి, రెడ్డిపల్లి,వెన్నచెడ్ గ్రామాలలో చెరువుల దగ్గర బతుకమ్మ ఆటపాటలతో మహిళాలు సందడి చేశారు.జానంపల్లి చెరువు పండుగలో ఎమ్మెల్యే కొప్పులమహేశ్ రెడ్డి పాల్గొని తెలంగాణ ప్రభుత్వం గ్రామాల్లోని చెరువులను మిషన్ కాకతీయ ద్వారా పూడికతీత పనులను నిర్వహించి, గ్రామాల్లో ఆయకట్టు రైతులకు మేలు చేకూర్చామన్నారు. ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమం వల్ల మత్స్యకారుల జీవితాల్లో వెలుగు నింపామన్నారు. అనంతరం బతుకమ్మలను చెరువులలో నిమజ్జనంచేశారు. కార్యక మంలో ఎంపీపీ మాధవి రాజ్ కుమార్ రెడ్డి,జెడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి,వైస్ ఎంపీపీ ఈశ్వరయ్య గౌడ్,వివిధ గ్రామ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ఎంపీటీసీలు, అంగన్వాడి సిబ్బంది,ఆశా వర్కర్లు,మహిళా సమైక్య సభ్యులు, పాల్గొన్నారు.



మిడ్జిల్‌లో..

బాలానగర్ : ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన శతాబ్ది ఉత్సవాల లో భాగంగా గురువారం బాలానగర్ మండల పరిధిలోని వివిధ గ్రామాలలో చెరువు కట్టల పైన గంగమ్మ తల్లికి పూజలు నిర్వహించి చెరువులో పూలతోట్లను వదిలివేశారు.బాలానగర్ మండల పరిధిలోని చింతకుంట తండా, గౌతాపూర్,పెద్దయి పల్లి. చెన్నంగుల గడ్డతండాలో జెడ్పీటీసీ జరుపుల కళ్యాణి సంబరాలలో పాల్గొన్నారు.

అన్ని గ్రామాలలో అన్ని చెరువు కట్టల పైన ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు కార్యదర్శులు రాష్ట్ర గిరిజన నాయకుడు లక్ష్మణ్ నాయక్ గోపాల్ రెడ్డి గౌతపూర్ సర్పంచ్ రమేష్ ముత్యాల సర్పంచ్ మల్లేష్ యాదవ్, గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

రాజాపూర్ : రాజాపూర్ మండలంలో అన్ని గ్రామపంచాయతీలో మిషన్ కాకతీయ భాగంగా బతుకమ్మ సంబ రాలతో ఊరూరా చెరువుల పండుగను ఊరేగింపుతో బయలుదేరి చెరువుల దగ్గర మన భోజనం చేసి ఘనంగా నిర్వహించారు మండలంలోని రాఘవపూర్ కొర్ర తండా గ్రామపంచాయతీలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాస్, ఉపసర్పంచ్ ప్రియాంక చిరంజీవి, పంచాయతీ సెక్రెటరీ నవీన్ కుమార్, రాధాకృష్ణ, వార్డ్ మెంబర్స్, తదితరులు పాల్గొన్నారు.

హన్వాడ : మండలంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా తెలంగాణ చెరువుల పండుగ ఘనంగా నిర్వహించారు మండల పరిధిలోని ఇబ్రహీంబాద్ గ్రామంలో బతుకమ్మలతో బోనాలతో ఆటపాటలతో గ్రామపురవీధుల నుండి బొడ్డెమ్మలు ఆడుతూ కట్ట మైసమ్మ దగ్గర చెరువులో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల డిప్యూటీ తహసీల్దార్ సతీష్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు స్థానిక సర్పంచ్ వసంత శ్రీనివాస్ ఉప సర్పంచ్ విజయసింహారెడ్డి పాల్గొని కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. మిషన్ కాకతీయ ద్వారా చెరువులో ఉన్న మట్టిని కూడికను తొలగించి, నీరు నిల్వ ఉండే విధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ చర్యలు తీసుకున్నారన్నారు. ప్రేమ సముద్రం చెరువు నిండితే గతంలో రెండు పంటలు పండేవన్నారు. గత పాలకుల లక్ష్యంతో చెరువులను కూడిపోయాయన్నారు. నేడు తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతి చెరువులో నీరు సమృద్ధిగా ఉండి రెండు పంటలు పండే విధంగా మీరు నిల్వ ఉంటుందన్నారు. కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు కురుమూర్తి గౌడ్, బెస్ట్ యాదయ్య, రామ్మోహన్ రెడ్డి ,సుదర్శన్ రెడ్డి ,వేపూరి రామయ్య బుచ్చయ్య ,బాలయ్య ,వల్లూరి ఆంజనేయ ,బస్సు రెడ్డి ,రభ కేశవులు మహిళలు పాల్గొన్నారు.



హన్వాడలో..



గండీడ్‌లో..



బాలానగర్‌లో..





రాజాపూర్‌లో..

మంత్రి కేటీఆర్‌కు జ్ఞాపిక అందజేత



కొత్తకోట : మూసాపేట్ మండలం వేముల గ్రామ సమీపంలో రూ.500కోట్లతో కొజెంట్ కంపెనీ నిర్మాణం శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్యాతిథులుగా విచేస్తున్న ఐటీ పురపాలక శాఖ మంత్రి కేటీఆర్‌కు కొత్తకోట మున్సిపల్ చైర్ పర్సన్ పొగాకు సుఖేసిని విశ్వేశ్వర్, ముఖ్య నాయకులు స్వాగతం పలికి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ వామన్ గౌడ్, సీడీసీ చైర్మన్ చెన్నకేశవరెడ్డి, ఎంపీపీ గుంత మౌనిక, మాజీ సీడీసీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి గాడిల ప్రశాంత్, జిల్లా నాయకులు శ్రీనుజీ, కౌన్సిలర్లు రవీందర్ రెడ్డి, సుజాత, సుభాష్, వడ్డే శ్రీనివాసులు, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

మత్స్యశాఖ అభివృద్ధికి ప్రభుత్వం కృషి

- రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



నవతెలంగాణ - వనపర్తి

ప్రభుత్వం నీటి వనరులు కల్పించి, ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టి మత్స్యశాఖ అభివృద్ధికి కృషి చేస్తున్నదని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సూచించారు. గురువారం పర్తి పట్టణంలోని బాలకిష్టయ్య మినీ స్టేడియంలో ఏర్పాటుచేసిన "మత్స్య ఉత్పత్తుల మేళా" కార్యక్రమానికి జడ్పీ చైర్మన్, జిల్లా కలెక్టర్ తో కలిసి మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం నీటి సదుపాయాలను కల్పించి, ఉచిత చేప పిల్లలను పంపిణీ చేస్తూ, మత్స్య సహకార సంఘాలను ఏర్పాటు చేసి మత్స్యశాఖ అభివృద్ధికి కృషి చేస్తున్నదని మంత్రి తెలిపారు. జిల్లాలో కాలువలు, చెరువులు, రిజర్వాయర్లు అభివృద్ధి చేయడంతో మత్స్యకారులకు జీవనోపాధి కలుగుతున్నదని మంత్రి అన్నారు. చేపలను పెంచడమే కాకుండా వాటిని మార్కెట్ చేయడం ఎంతో ముఖ్యమని, ఇందుకు అవసరమైన కోల్డ్ స్టోరేజ్‌లను ఏర్పాటు చేసినట్లయితే ఏ డాది పొడవునా చేపలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. మన రాష్ట్రంలో తొలి మత్స్య కళాశాలను పెబ్బేరులో ఏర్పాటు చేయడం హర్షనీయమని అన్నారు. మత్స్య కళాశాలలో మొదటి విడతలో విద్యార్థులు శిక్షణ పూర్తి చేసుకున్నట్లు మంత్రి తెలిపారు. ఉన్న వనరులను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదుగుతున్నారని, మత్స్యకారులకు అవసరమైన అన్ని సౌకర్యాలను ప్రభుత్వం చేకూర్చుతున్నదని సూచించారు. జిల్లాలో వ్యవసాయంతో పాటుగా పశు సంపద పెరుగుతున్నదని, మాంసాహారులు చేపలను ఆహారంలో చేర్చుకున్నట్లయితే ఆరోగ్యానికి ఎంతో మేలు చేకూర్చుతుందని మంత్రి తెలిపారు. చేపల వల్ల కలిగే ఉపయోగాలను ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులకు ఆయన సూచించారు. ఏడాది పొడవునా మత్స్యకారులకు ఉపాధి కలిగేలా అన్ని ఏర్పాట్లు చేస్తామన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ మాట్లాడుతూ నీరు పుష్కలంగా లభించినప్పుడే మత్స్య పరి శ్రమ అభివృద్ధి చెందుతుందని, మన జిల్లా అన్ని విధాలుగా అనుకూలమైన ప్రదేశం కావడంతో మత్స్య రంగంలో అభివృద్ధి సాధిస్తున్నదని జిల్లా కలెక్టర్ అన్నారు. వీటితో పాటుగా మత్స్య సహకార సంఘాలను ఏర్పాటు చేసి, మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని ఆయన తెలిపారు. జిల్లాలో (133) మత్స్య సహకార సంఘాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఇందులో దాదాపు 11 వేల మంది సభ్యులుగా ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు. అనంతరం మత్స్య అభివృద్ధి శాఖ బ్రోచర్లను మంత్రి ఆవిష్కరించారు. మత్స్య ఉత్పత్తుల మేళాలో ఏర్పాటు చేసిన ఆహార పదార్థాలను కలెక్టర్ తో కలిసి మంత్రి రుచి చూశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ ఆర్ లోకనాథ్ రెడ్డి, అదనపు కలెక్టర్ డీ వేణుగోపాల్, మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, వనపర్తి మత్స్య పారిశ్రామిక అసోసియేట్ అధ్యక్షులు కృష్ణయ్య, జిల్లా మత్స్యశాఖ అధికారి రెహమాన్, ముదిరాజ్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాలరాజు, కౌన్సిలర్లు లక్ష్మీనా రాయణ, కృష్ణయ్య, సిబ్బంది, మత్స్య సహకార సంఘం సభ్యులు, మత్స్య కళాశాల విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.





12నుంచి ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు

వనపర్తి రూరల్: ఈ నెల 12 నుంచి ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు ప్రారంభం అవుతున్నాయని డీఐఓ జాకీర్ హుస్సేన్ తెలిపారు. ఇందుకుగాను జిల్లాలో 14 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని, గవర్నమెంట్ సెంటర్లలో 6 ప్రైవేటు సెంటర్లలో 8 ఉన్నాయని పేర్కొన్నారు. పరీక్షల నిర్వహణకు చీఫ్ సూపర్ డాన్స్ 14 డిపార్ట్మెంటల్ ఆఫీసర్స్ 14 కస్టోడియన్స్ 3 అడిషనల్ సూపర్డేన్స్8 ఫ్లయింగ్ స్క్వాడ్1 సిట్టింగ్ స్క్వాడ్ 1 ని ఏర్పాటు చేశామని తెలిపారు విద్యార్థులు పరీక్ష కేంద్రాలలోకి 8 గంటల లోపు చేరు కోవాలని 9 గంటల తర్వాత ఒక్క నిమిషం అలస్యమైనా పరీక్ష కేంద్రంలోకి అనుమ తించబడదని పరీక్షలు సజావుగా జరుగుటకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని అన్నారు. ఎలాంటి అవకతవకలు జరగకుండా అన్ని చర్యలు చేపట్టినట్లు వివరించారు.

దరఖాస్తుల ఆహ్వానం

వనపర్తి రూరల్ : జాతీయ పురస్కారం పద్మ అవార్డు కేంద్ర ప్రభుత్వ హెూమ్ అఫైర్స్ మంత్రిత్వ శాఖ న్యూఢిల్లీ వారు 2024 సంవత్సరానికి గాను పద్మ అవార్డు ను గణతంత్ర దినోత్సవం రోజు ఇవ్వనున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి రమ మహేశ్వర్ రెడ్డి తెలిపారు. కలలు ,విద్య, సాహిత్యం ,ఆటలు ,లేదా క్రీడలు వైద్యం, సామాజిక సేవలు, సాంకేతిక , సాంఘిక సేవలు వాణిజ్యపరమైన వంటి వృత్తులు, స్థాయిలలో విశిష్ట సేవలు అందించిన వారు పురస్కారం కొరకు దరఖాస్తును ఆన్లైన్లో http.swords.gov.in http.//padmaawords.gov.in ఎనిమిది వందల పదాలకు మించకుండా ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆసక్తి గలవారు ఈ నెల 15 తేదీ లోపల జిల్లా సంక్షేమ అధి కారి మహిళా శిశు వికలాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ కార్యాలయం లో మీ దరఖాస్తులు మూడు కాపీలు జతచేసి పంపాలని కోరారు.

పర్వతారోహణ శిబిరానికి ..
ఎన్‌సీసీ విద్యార్థి ఎంపిక

వనపర్తిరూరల్ : వనపర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాల డిగ్రీ రెండవ సంవత్సరం చదువుతున్న ఎన్‌సీసీ విద్యార్థి ఎల్. అజయ్ జాతీయస్థాయిలో ఉత్తరఖండ్ రాష్ట్రంలో జరుగుతున్న అడ్వాన్స్డ్ పర్వతారోహణ శిబిరానికి ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్ . శ్రీనివాస్ తెలిపారు. 8 తెలంగాణ బెటాలియన్ అధికారులు ఎన్‌సీసీ శిక్షణలో భాగంగా ఎంపిక చేయగా తదుపరి ఎంపికలు అడ్వాన్స్డ్ పర్వతారోహణ శిబిరానికి ఎంపికైనట్లు తెలిపారు. ఈ శిబిరం జూన్ 10 నుంచి 22 వరకు కొనసాగుతుందని, ఎంపికైన విద్యార్థిని కళాశాల ప్రిన్సిపాల్‌చ, అధ్యాపక బృందం అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఎన్‌సీసీలో భాగంగా ఇలాంటి జాతీయ స్థాయి శిబిరానికి ఎంపికైతే దేశభక్తి ధైర్యసాహసాలు, ఆత్మవికాసం నాయకత్వ లక్షణాలు బాగా అలవడుతాయని అన్నారు. ఎన్‌సీసీ విద్యార్థులందరూ గొప్ప మానవ వనరులుగా తయారై దేశసేవకు అంకితం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు కే రమేష్ ,సురేందర్ రెడ్డి, రామా ఓబులేసు, దాం సింగ్ తదితరులు పాల్గొన్నారు.

దీక్షా దివాస్..



ఆత్మకూరు : తెలంగాణ ప్రజల ఆకాంక్షల' దీక్షా దివాస్ కార్యక్రమంలో భాగంగా అమరచింత తాహసీల్దార్ కార్యాలయం ఎదుట గురువారం సీపీఐ (ఎంఎల్)ప్రజాపంథా అమరచింత మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి ఉమ్మడి జిల్లా నాయకులు ఎంపీటీసీ హనుమంతు, డివిజన్ నాయకులు రాజు , మండల కార్యదర్శి కే.రాజన్న మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పడి జూన్ 2వ తేదీకి దశా బ్దకా లమైందన్నారు. కొట్లాడి తెచుకున్న రాష్ట్రంలో ప్రజలు, రైతులు ,యువ కులు, కూలీలు ఒకపక్క ఇబ్బంది పడుతుంటే రాష్ట్ర ముఖ్యమంత్రి దశాబ్ది ఉత్సవాలను జరపడం సరైనది కాదని అన్నారు. ప్రజాధనాన్ని ప్రచారం కోసం వాడుకునే హక్కు కేసీఆర్‌కు లేదని అ న్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను పక్కనపెట్టి ఉత్సవాల పేరుతో కాలయాపన చేస్తు న్నారని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవే ర్చాలని డిమాండ్ చేశారు. లేనిచో కేసీఆర్ ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణ పాఠం చెబుతారన్నారు. కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, దళితులకు మూడెకరాలు భూమి పంపిణీ ,దళిత బంధు పథ కం అమలు చేయాలని,నిరుద్యోగ భృతి ఇవ్వాలని తదితర డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తాహసీల్దార్ కార్యాలయంలోని జూనియర్ అసి స్టెంట్‌కి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్య దర్శి ప్రసాద్, పట్టణ కార్యదర్శి ఏ సామెల్ , మండల నాయకులు రామచ ందర్, కిరణ్, లక్ష్మి ,రూప, సుశీలమ్మ ,లక్ష్మి ,మనోహర్, వరప్రసాద్ తదిత రులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిక



వనపర్తి రూరల్ : వనపర్తి జిల్లా కేంద్రంలోని 22 వ వార్డు శ్వేతా నగర్ కు చెందిన 31 మంది యువకులు బీ ఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి వనపర్తి పట్టణ యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్షయ్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం చేరారు. మాజీ మంత్రివర్యులు జిల్లెల చిన్నారెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వీరందరూ రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. కాంగ్రెస్‌లో చేరిన వారిలో ఇర్ఫాన్, ఆఫ్ రోజ్ ,హాసన్, మోసిన్, హుస్సేన్, ఆరిఫ్ ,ముంతాజ్ ,షకీల్ షబ్బీర్ ,నజీర్, లక్ష్మణ్ ,యాదగిరి, మన్సూర్, యాసీన్ ,హాజీ, విజయ రాములు ,హాసన్, శేఖర్, అంజి, నజీర్, బాబా, సోహెల్, రాకేష్, సంతోష్ ,వెంకటేష్, సలీం, శివ ,శ్రీకాంత్ ,చింటూ, రఘులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కిరణ్ కుమార్ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరి రాములు మాజీ సర్పంచ్ జనార్ధన్ గొర్ల జాన్, మెంటేపల్లి రాములు, ఎల్లయ్య, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా చెరువుల పండుగ

ఆత్మకూరు : ఆత్మకూరు , అమరచింత పట్టణ , గ్రామప్రజలు గురువారం చెరువుల పండుగను ఘనంగా నిర్వహించారు. ఆత్మకూరు పట్టణంలోని పరమేశ్వర స్వామి చెరువు వద్ద పూజలు చేసి బతుకమ్మను నిమజ్జనం చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ గాయత్రి రవికుమార్ , వైస్ చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి , కౌన్సిలర్లు , టీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఆరేపల్లి గ్రామం నందు గ్రామ చెరువు దగ్గర పూజలు చేసి బతుకమ్మ ఆడి బతుకమ్మ చేశారు ఈ కార్యక్రమంలో వైసీపీ కోటేశ్వర్ టిఎస్ఎస్ అధ్యక్షులు లక్ష్మీకాంత్ రెడ్డి వీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. అమరచింత మండలంలోని గ్రామాల్లో పట్టణంలోని పెద్ద చెరువు దగ్గర చర్ల పండుగ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ మంగమ్మ , నాగభూషణం గౌడ్ , టీఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



నేడు కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ

వీపనగండ్ల : కొల్లాపూర్ పట్టణంలో శుక్రవారం మహబూబ్ ఫంక్షన్ హాల్లో షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేయడం జరుగుతుందని తాహసీల్దార్ పాండునాయక్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వీపనగండ్ల మండలంలోని గ్రామాలకు సంబంధించిన 31 మందికి పంపిణీ చేయడం జరుగుతుందని లబ్దిదారులందరూ కొల్లాపూర్‌కు వెళ్లాలని ఈ సందర్భంగా తాహసీల్దార్ పేర్కొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం



పెబ్బేరు : మండలంలోని రంగాపురం గ్రామ నివాసి బాపనపల్లి మాల శ్రీనివాస్ ఆకస్మికంగా మృతి చెందాడు. గురువారం ఆయన చిన్ననాటి స్కూల్ స్నేహితులు చేయూత నిచ్చి రూ.70వేలు చెక్కు రూపంలో బాధిత కుటుంబానికి అందజేశారు. భార్య బిడ్డలకు మేమున్నామంటూ భరోసా కల్పించారు.. బీఆర్ఎస్ నాయకులు పెద్దింటి వెంకటేశు చిన్ననాటి మిత్రుడైన శ్రీనివాసు కుటుంబానికి ఎలాగైనా ధైర్యాన్ని ఇచ్చి చిన్న నాటి స్నేహి తులను కూడగట్టి వారి సహకారంతో ఆ కుటుంబానికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక మంలో అంజి (ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్) అల్లాడి మల్లేష్ గౌడ్ ,దేవరాశెట్టి వీరభద్రయ్య శెట్టి, సత్యనారాయణరెడ్డి,ఎర్రవల్లి రాముచ, మిద్దె రాములు, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా సంఘ భవన స్థల వివాదం



కొత్తకోట : మండలంలోని కనిమెట్ట గ్రామంలో మహిళా సంఘాలకు సంబంధించిన భవన నిర్మాణ స్థల వివాదం రగులుకుంది. గ్రామంలో ఎస్సీ కాలనీకి చెందిన మహిళా సంఘాల సభ్యులు, ఆ గ్రామంలో కటికె కులస్తులకు చెందిన వ్యక్తి దగ్గర 2001లో ఇంటికి రెండువందల చొప్పున ఏడువేలు పోగు చేసుకుని మహిళ సంఘాల భవన నిర్మాణ కోసం స్థలాన్ని కొనుగోలు చేశారు. ఆ తర్వాత మరికొంత డబ్బులు జమ చేసుకొని ఆ స్థలంలో బేస్మెంట్ వరకు నిర్మాణం చేశారు. ప్రస్తుతం గ్రామానికి చెందిన ఓ వ్యక్తి స్థలం నాది అంటూ వచ్చి బేస్మెంట్‌ను ధ్వంసం చేశారని మహిళలు ఆరోపించారు. అలాగే అట్టి స్థలంలో డబ్బాను సైతం ఏర్పాటు చేశారని తెలిపారు. గతంలో ఈ విషయంపై జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం ఇవ్వగా ఈ స్థలంలో మహిళ సంఘాల భవనం నిర్మించుకోవచ్చని పంచాయతీ కార్యదర్శికి ఆదేశాలు జారీ చేసి అట్టి భవనానికి నంబర్ అలర్ట్ చేయమని చెప్పారని మహిళ సంఘ సభ్యురాలు పద్మ తెలిపారు. ఇప్పుడేమో ఆ స్థలం మీది కాదు మీ దగ్గర కొన్నట్టు కాగితం ఉందా అని పంచాయతీ కార్యదర్శి తప్పుదోవ పట్టిస్తూ కబ్జాదారునికి వత్తాసు పలుకుతున్నారని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంఘటన ప్రజాప్రతినిధులకు, అధికారులకు తెలిసి కూడా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు న్యాయం జరిగే వరకు ఇక్కడే టెంట్ వేసుకొని నిరసన దీక్ష చేస్తామని మహిళ సంఘాల సభ్యులు పేర్కొన్నారు.

ఘనంగా ఊరూరా చెరువుల పండుగ



నవతెలంగాణ - పెద్దమందడి

పెద్దమందడి మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాలలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం ఊరు ఘనంగా చెరువుల పండుగ నిర్వహించారు. చెరువుల పండుగలో భాగంగా గ్రామంలో మహిళలు బతుకమ్మలు ఏర్పాటు చేసు కొని డప్పు మేల వాయిద్యాలతో చెరువుల దగ్గరికి వెళ్లి పండుగలు నిర్వహించారు. జగత్ పల్లి గ్రామంలో ఊరుల చెరువుల పండుగకు ముఖ్య అతిథిగా వనపర్తి జిల్లా జడ్పీ చైర్పర్సన్ లోకనాథ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా చెరువుల పండుగ వాతావరణం తేవడం ఆనందదాయకమన్నారు. చెరువులు నీటితో నిండు కుండలాగా ఏర్పడి దాన్యపురాసులు రైతుల ఇళ్లల్లో కురుస్తున్నాయని వారన్నారు. రైతులు ఆర్థికంగా ఎదిగి రైతు కలలో ఆనందాన్ని చూడడమే కేసీఆర్ లక్ష్యమని, అదే దిశగా అడుగులు వేస్తూ తెలం గాణ దశాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తున్నారని వారు అన్నారు. అనంతం అనంతరం చెరువుల దగ్గ రనే రైతులకు గ్రామస్తులకు భోజనాలు ఏర్పాటు చే శారు.ఈ కార్యక్రమంలో రైతుబంధు అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి,కుమార్ యాదవ్, వివిధ గ్రామాల్లో సర్పంచ్లు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, రై తులు మహిళా మణులు తదితరులు పాల్గొన్నారు

వీపనగండ్ల : రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రంతో పాటు గోపాల్దిన్నె , కల్వరా ల్ల , పుల్గర్ చర్ల ,తూముకుంట, సంగినేనిపల్లి తదితర గ్రామాలలో ఊర చెరువుల పండుగను గురువారం ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామా ల్లో వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బతుక మ్మలతో గ్రామంలో వీధిలో తిరిగి ఆయా గ్రామ సమీపంలోని ఊర చెరువుల్లో బతుకమ్మను నిమ జ్జనం చేశారు. ఆయా చెరువుల దగ్గర సహ పంక్తి భోజనాలుచేశారు. కార్యక్రమంలో ఎంపీపీ కమలేశ్వరరావు , జెడ్పీటీసీ మాధురి కిరణ్ గౌడ్, రైతు బంధు మండల అధ్యక్షులు ఎత్తం కృష్ణ యాదవ్ తాహసీల్దార్ పాండు నాయక్ , ఎంపీడీవో కథలప్ప , ఎంపీ ఓ బద్రీనాథ్ నాయక్, ఆయా గ్రామాల స్పెషలా ధికా రులు, ఏటీఎం రాజశేఖర్ రెడ్డి, ఏవో, డాకేశ్వర్ గౌడ్ డిప్యూటీ తాహసీల్దార్ లక్ష్మీ కాంత్, శ్రీకాంత్, లక్ష్మీనా రాయణమ్మ ఆర్ఐ కురు మూర్తి సర్పంచులు విజయ్‌కుమార్, మౌలాలీ , ఎద్దుల అరుణ , సురేం దర్ రెడ్డి, రఘునాథ్ రెడ్డి మానస మౌలాలీ, ఎంపీ టీసీలు భాస్కర్ రెడ్డి ఈశ్వరమ్మ కవిత, బీఆర్ ఎస్ మండల అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్, ఏఈవోలు పాల్గొన్నారు.



తెలంగాణ సంక్షేమ సంబురాలను విజయవంతం చేద్దాం

- రజక సంఘం జిల్లా అధ్యక్షుడు విజయ్



వనపర్తి రూరల్ : తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా శుక్రవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని సమీకృత సముదాయాల కలెక్టర్ కార్యాలయం నందు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం తెలంగాణ సంక్షేమ సంబరాలు ఘనంగా నిర్వహించనున్నారని రజక సంఘం జిల్లా అధ్యక్షులు విజయ్ తెలిపారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సంక్షేమ సంబరాలు జిల్లాలోని అన్ని బీసీ కులాల సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొంటున్నారని, జిల్లాలోని 14 మండల రజకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, కలెక్టర్ తేజస్ నందులాల్ పవర్ , సంబంధిత అధికారులు ,నాయకులు పాల్గొంటున్నారని పేర్కొన్నారు. ఈ సంక్షేమ సంబురాల్లో జిల్లా రజకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం ఉదయం 9 గంటలకు ప్రారంభమవుతుందని అంతలోపు అందరూ కలెక్టర్ కార్యాలయానికి చేరుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం అనంతరం భోజన వసతి కూడా ఉంటుందని ఆయన తెలిపారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్, కల్వకుర్తి
నాగర్‌కర్నూల్, జిల్లా
శుక్రవారం 9 జూన్ 2023

లోక్‌అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా ప్రధాన డి. రాజేష్ బాబు

నవతెలంగాణ- కందనూలు

ఈనెల 10వ తేదీ న కోర్టు ప్రాంగణంలోజరగబోతున్న జాతీయ మెగా లోక్ అదాలత్ ను కక్షిదారులందరూ సద్వి నియోగం చేసుకోవాలని జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ చైర్మన్,జిల్లా జడ్జి డి. రాజేష్ బాబు గురువారం ఒక ప్రకటనలో కోరారు. రాజీపడ దగిన అన్ని క్రిమినల్ కేసులు,సివిల్ దావాలు, బ్యాంకు కేసులు,కుటుంబ వివాద కేసులు,ప్రీ లిటిగేషన్ కేసులుతో పాటు చెక్ బౌన్స్ కేసులను కూడా ఈలోక్ అదాలత్ లో సామరస్య పూర్వకంగా పరిష్కరించుకో వచ్చునన్నారు.అవకాశాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.



నాగర్ కర్నూల్ జిల్లాలో ఐదు మంది తహసిల్దార్లుకు స్థాన చలనం

కందనూలు : నాగర్ కర్నూలు జిల్లాలో వివిధ హోదాల్లో పని చేస్తున్న 5 మంది తహశీల్దార్లను బదిలీ చేస్తూ కలెక్టర్ పి ఉదయ్ కుమార్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు.వెల్దండ మండలం తహశీల్దార్ గా ప్రస్తుతం కలెక్టరేట్ లో సి సెక్షన్ సూపరింటెండెంట్ గా పనిచేస్తున్న రవి కుమార్ ను నియమించారు. అచ్చంపేట ఆర్డీఓ ఆఫీస్ ఏవో గా పనిచేస్తున్న ఎం కృష్ణను ఊర్కొండ తహసీల్దారుగా నియమించారు.తాడూరు తాహసిల్దార్ గా పనిచేస్తున్న బి కార్తీక్ కుమార్ ను కలెక్టరేట్ సూపరింటెండెంట్ గా , ఊర్కొండ తహసిల్దార్ గా పని చేస్తున్న ఎండి జాకీర్ అలీ ని కలెక్టరేట్ సి సెక్షన్ సూపరింటెండెంట్ గా నియమించారు.

మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ



కల్వకుర్తి టౌన్: కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని జయప్రకాష్ నగర్ తండాకు చెందిన యుగంధర్ గురువారం ఉదయం కేశంపేట మండలం లేమామిడి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి గ్రామానికి వెళ్లి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పోస్టల్ డిపార్ట్మెంట్లో ఉద్యోగం సాధించిన యుగంధర్ నెల రోజుల్లోనే రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం ఎంతో బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మృతుడి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, నాయకులు హనుమా నాయక్, నిరంజన్ నాయక్, పడకంటి వెంకటేష్ తదితరులున్నారు.

అంబేద్కర్ ఓపెన్ డిగ్రీ సమన్వయకర్తగా వర్కాల శ్రీనివాస్



కందనూలు : నాగర్ కర్నూల్ అంబేద్కర్ ఓపెన్ డిగ్రీ అభ్యాసకుల సహాయ కేంద్రం సమన్వయకర్తగా వర్కాల శ్రీనివాస్ ను అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అధికారులు నియమించినట్లు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కమర్ షాజహాన్ సుల్తానా తెలిపారు, ఈ సందర్భంగా స్టడీ సెంటర్ సమన్వయకర్త వర్కాల శ్రీనివాస్ ను కళాశాల ప్రిన్సిపల్ మరియు అధ్యాపకులు అభినందించారు, వర్కాల శ్రీనివాస్ మాట్లాడుతూ అంబేద్కర్ ఓపెన్ డిగ్రీ విద్యార్థులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటు తన వంతుగా అన్ని రకాల సహాయ సహకారాలు అందజేస్తానని తెలిపారు.

రైతు ఖాతాలలో భూ నష్టపరిహారం.


వెల్దండ : కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ కాలువల నిర్మాణంలో బాగంగా వెల్దండ ఉమ్మడి మండలంలో భూములు కోల్పోయిన రైతుల ఖాతాలలో ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి చొరవతో గురువారం రైతుల ఖాతాలో డబ్బులు జమ అయ్యాయని వెల్దండ సింగల్ విండో వైస్ చైర్మన్ సంజీవ్ కుమార్ యాదవ్ తెలిపారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంజీవ్ యాదవ్ మాట్లాడుతూ.. ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రులు హరీష్ రావు, కేటీఆర్ల దృష్టికి పలుమార్లు తీసుకు వెళ్ళారని సంజీవ్ యాదవ్ పేర్కొన్నారు. గురువారం జడ్చర్ల పర్యటనలో ఉన్న మంత్రి కేటీఆర్ ను ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి కలిసి కె ఎల్ ఐ కాలువ నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతుల కు నష్ట పరిహారం చెల్లించాలని కోరారని ఆయన అన్నారు. స్పందించిన మంత్రి కె టి ఆర్ వెంటనే ఆర్థిక శాఖ కార్యదర్శి రామకృష్ణారెడ్డి తో మాట్లాడి గంటల వ్యవధిలోనే రైతుల ఖాతాలలో నష్టపరిహారం జమ అయ్యే విధంగా ఎమ్మెల్సీ కృషి చేశారని ఆయన తెలిపారు. కే ఎల్ ఐ డి 82 టు కాల్వలలో బాగంగా భూములు కోల్పోయిన రైతులకు నష్ట పరిహారం ఇప్పించడంలో ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి కీలకపాత్ర పోషించారని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డికి రైతుల పక్షాన ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గత నెల 27వ తేదీ ఎమ్మెల్సీ తో కలసి చంద్రయాన్ పల్లి - గోకారం గ్రామంలో రైతులకు భూ నష్టపరిహారం ఇప్పించడానికి వెళ్లగా కొందరు రాజకీయం చేసి అక్రమ కేసులు బనయించడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. అలాంటి కేసులకు భయపడేది లేదని సంజీవ్ కుమార్ అన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు జక్కుల చిన్న జంగయ్య యాదవ్, నాయకులు రామకోటి , మల్లేష్ యాదవ్ ,శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఉప్పరిపల్లిలో ' బడిబాట '



ఉప్పునుంతల : ఉప్పునుంతల మండలం ఉప్పరిపల్లి గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా గురువారం ఉప్పరపల్లి ఉప్పునుంతల (మండలం) మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ జిల్లా అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ ఎండి షర్పుద్దీన్ బాడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మన ఊరు మనబడి ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అన్ని వసతులు కల్పిస్తుందన్నారు. ఏకరూప దుస్తులు, ఉచితంగా పుస్తకాలు, ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం, నోట్, వర్క్ బుక్స్ అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీచర్ అంబయ్య, ఫిజికల్ డైరెక్టర్ ఎస్ నాగేశ్వరరావు అంగన్వాడీ టీచర్ పావని పాల్గొన్నారు.

ఇండ్ల స్థలాల కోసం ఎమ్మెల్యేకు జర్నలిస్టుల వినతి..



వెల్దండ : రాష్ట్ర ప్రభుత్వం ద్వారా జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, డబుల్ బెడ్రూమ్ ఇండ్లు మంజూరు చేసి న్యాయం చేయాలని కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ను వెల్దండ మండల జర్నలిస్టులు కోరారు. వెల్దండ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు గురువారం జర్నలిస్టులు వినతిపత్రం అందజేశారు. సాను కూలంగా స్పందించిన ఎమ్మెల్యే ప్రభుత్వాలకు , ప్రజలకు వారధిగా పనిచేసే ప్రతి జర్నలిస్టుకు ఇళ్లస్థలాలు అందించి వారికి తోడ్పాటును అందిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నాగరాజుగౌడ్ , నాయకులు కర్ణాకర్ గౌడ్, రాజయ్య, శ్రీనివాస్ , రామకృష్ణ, మల్లేష్ , శ్రీను ,రవి ,శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో జెపి నగర్ వాసి దుర్మరణం..

కల్వకుర్తి : కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని జయ ప్రకాష్ నగర్ తాండాకు చెందిన యుగంధర్ 21 కేశంపేట మండలం లేమామిడి గ్రామ సమీపంలో గురువారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందాడు. పోస్టల్ డిపార్ట్మెంట్ లో నెల రోజుల క్రితం ఉద్యోగం సంపాదించిన యుగంధర్ షాద్ నగర్ లో శిక్షణ పొందేందుకు ప్రతిరోజు కల్వకుర్తి నుంచి వెళ్లి వచ్చేవాడు. ఈరోజు ఉదయం మోటార్ సైకిల్ పై బయలుదేరగా లేమామిడి సమీపంలోకి రాగానే ఎదురుగా వచ్చిన స్కూటీ ఢీకొనడంతో బాధితుడు అక్కడికక్కడే మృతి చెందాడు. యుగంధర్ మృతితో జెపి నగర్ తండాలో ఒక్కసారిగా విషాద ఛాయలు అలుముకున్నాయి. అందరితో కలిసి మెలిసి ఉండే యుగంధర్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం ఎంతో బాధాకరమని తోటి స్నేహితులు ఆవేదన వ్యక్తం చేశారు.

చెరువుల పండుగ.. సర్పంచులకు భారం ..

నవతెలంగాణ అచ్చంపేట

తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 10 ఏళ్ల అయినా సందర్భంగా ఆవిర్భావ దినోత్సవం అదేవిధంగా దశాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించడానికి ఆదేశాలు జారీ చేసింది ప్రతిరోజు ఒక శాఖ ఆ శాఖ ఆధ్వర్యంలో కార్యక్రమాలు ఆర్భాటంగా చేయాలని ఆదేశాలు జారీ చేసింది అందులో భాగంగానే 8ల గురువారం చెరువులో పండుగ ప్రతి ఊరిలో చెరువు పైన ఏ గ్రామ దేవత ఉంటే ఆ గ్రామ దేవతకు నైవేద్యం ఏర్పాటు చేసి యాటలు కోసి ఊరందరికీ భోజనాలు పెట్టాలని కట్టపైన బతుకమ్మలు పేల్చి ఆటలు ఆడి నిమజ్జనం చేయాలని ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్ర అవతర దినోత్సవానికి అదేవిధంగా దశాబ్ది ఉత్సవాల్లో నిర్వహిస్తున్న పండుగలకు ఒక్కో గ్రామపంచాయతీకి 50 వేల రూపాయలు ఇవ్వడం జరుగుతుందని వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి ఆవిర్భావ దినోత్సవం లో మాట్లాడారు. కానీ చిన్న గ్రామ పంచాయతీలకు ఎనిమిది వేలు పెద్ద గ్రామ పంచాయతీలకు 14000 జనాభా అధికంగా ఉన్న గ్రామ పంచాయతీలకు 20 వేల రూపాయల చొప్పున నిధులు కేటాయించారు. ప్రస్తుతం



మార్కెట్లో ఉన్న ధరలకు ఈ నిధులతో భోజనాలు బతకమ్మలు ఎలా ఏర్పాటు చేయాలని సర్పంచులు తలను పట్టుకుంటున్నారు. ఇప్పటికే గ్రామ పంచాయతీలు నిధులు లేక అవస్థలు పడుతున్నాం డాక్టర్ కృష్ణలు కట్టలేకపోతున్నాం విద్యుత్ బిల్లులు పారిశుద్ధ్య నిర్వహణ కార్మికుల వేతనాలు ఇలా అనేక నిర్వహణకు డబ్బులు లేక పంచాయతీలలో సర్పంచులు అప్పులు చేస్తున్నారు మళ్ళీ ఇప్పుడు దశాబ్ది ఉత్సవాలు పేరుతో చెరువులో పండుగ



అంటూ ఈ ఆటలు పోసి ఊరందరికీ భోజనాలు పెట్టాలని సూచనలు చేయడం కరెక్ట్ కాదని సర్పంచులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జనాభా ప్రతిపాదికన ఆయా గ్రామ పంచాయతీలలో ఎంత జనాభా ఉంటే వారికి సరిపోను నిధులు కేటాయిస్తామని నమ్మకంగా అధికారులు చెబుతున్నారు కానీ సర్పంచులు మీరే కార్యక్రమాలు నిర్వహించండి వచ్చే నిధులు మీరే తీసుకోండి అంటూ చెప్తున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి. కొన్ని గ్రామపంచాయతీలో యాటలు కోసి భోజనాలు పెట్టారు మరికొన్ని గ్రామ పంచాయతీలలో 10, 15 కిలోల చికెను చేసి భోజనాలు ఏర్పాటు చేశారు. బల్మూరు మండలంలో 28 గ్రామపంచాయతీలు ఉన్నాయి చిన్న గ్రామ పంచాయతీలకు 12,000 పెద్ద గ్రామపంచాయతీలకు 20 వేల రూపాయలు చొప్పున నిధులు ఇచ్చినట్లు తెలుస్తుంది. అచ్చంపేట మండలంలో 38 గ్రామపంచాయతీలు ఉన్నాయి. చిన్న గ్రామ పంచాయతీలకు ఎనిమిది వేలు, పెద్ద గ్రామ పంచాయతీలకు 12000 , రెండువేల జనాభా కలిగిన గ్రామ పంచాయతీలకు 20,000 చొప్పున నిధులు ఇచ్చినట్లు తెలిసింది. చెరువులను సుందరీకరణ చేసి , టెంటు, కుర్చీలు ఏర్పాటు చేయాలి.విద్యుత్ దీపాలతో అలంకరణ చేసి, డిజె సౌండ్ మధ్య బతుకమ్మలు, బోనాలు, ఊరేగింపులు నిర్వహించడం, గ్రామస్తులకు చికెన్తో భోజనాలు పట్టడం ఇచ్చే నిధులతో సాధ్యమేనా.. ఒక్కో గ్రామపంచాయతీలో లక్ష పైగా ఖర్చు అవుతున్నాయని సర్పంచులు ఆగ్ర వ్యక్తం చేస్తున్నారు.

వారెవ్వా.. చేప రుచి చూడాల్సిందే..

- నాగర్ కర్నూల్ లో ప్రారంభమైన ఫిష్ ఫుడ్ ఫెస్టివల్
- మున్సిపల్ చైర్ పర్సన్ కల్పనా భాస్కర్ గౌడ్

నవ తెలంగాణ - కందనూలు

తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గురువారం నాగర్ కర్నూలు జిల్లా కేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఫిష్ ఫుడ్ ఫెస్టివల్ ప్రారంభమైంది. మృగశిర కార్తెను పురస్కరించుకొని మూడు రోజుల పాటు (8,9,10 తేదీలలో) ఫిష్ ఫుడ్ ఫెస్టివల్ ను నిర్వహిస్తున్నారు. ఫిష్ ఫుడ్ ఫెస్టివల్‌లో భాగంగా చేపలు, రొయ్యలతో తయారు చేసిన ఫ్రై, కర్రీ, బిర్యానీ వంటి అన్ని రకాల వంటకాలు అందుబాటులో ఉంచారు. జిల్లా మత్స్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఫిష్ ఫుడ్ ఫెస్టివల్ ను జిల్లా కేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఏర్పాటు చేయగా.. దీనిని నాగర్ కర్నూల్ మున్సిపల్ చైర్ పర్సన్ కల్పనా భాస్కర్ గౌడ్, జిల్లా మత్స్యశాఖ అధికారి డాక్టర్ లక్ష్మప్ప, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి జీవి రమేష్, విజయ డైరీ డిప్యూటీ డైరెక్టర్ సత్యనారాయణ యాదవ్ లు ఫిష్ ఫెస్టివల్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా నాగర్ కర్నూల్, బిజినపల్లి, గుడ్లనర్వ, మరికల్, కల్వకుర్తి, పెంట్లవెల్లి మత్స్య పారిశ్రామిక మహిళా సహకార సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫుడ్ స్టాళ్లను ఆమె పరిశీలించారు. అనంతరం చేపలు, రొయ్యలతో చేసిన వంటకాల రుచులను ఆస్వాదించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ కల్పనా భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ..... తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా 22 రోజులు ప్రత్యేక ఉత్సవాలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ప్రభుత్వం కూనరెల్లి పోతున్న కులవృత్తులను కాపాడేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని సామాజిక వర్గాలను ఆదుకుంటుందన్నారు. అందులో భాగంగానే మత్స్య



కార్మికుల సంక్షేమ కోసం ఉచిత చేపల పిల్లల పంపిణీ చేస్తుందన్నారు. ఆ చేప పిల్లలను కార్మికులు పట్టుకొని విక్రయించుకొని జీవితాలను గడుపుతున్నారని అన్నారు.అంతే కాకుండా మత్స్య శాఖ ఆధ్వర్యంలో కార్మికుల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందని ఆమె తెలిపారు.జిల్లా మత్స్య శాఖ అధికారి డాక్టర్ లక్ష్మప్ప మాట్లాడుతూ...ఈ ఫుడ్ ఫెస్టివల్ ఈ నెల 10 తారీకు వరకు కొనసాగుతుందన్నారు. మూడు రోజుల పాటు మేళాను సందర్శించి చేపల వంటకాల రుచులను ఆస్వాదించాలని ఆయన కోరారు.ఫిష్ ఫెస్టివల్ ను ప్రారంభించిన రెండు గంటల్లోనే 300 పైగా ప్రజలు సందర్శించి చేప వంటకాల రుచులను ఆస్వాదించారని, ఫిష్ ఫెస్టివల్ కు విశేష స్పందన వస్తుందని, ఆయన తెలిపారు. మత్స్య మహిళ పారిశ్రామిక సంఘాల ఆధ్వర్యంలో చేపల వంటకాలను తయారు చేసిన హేమామూర్తి, చిట్టెమ్మ, శారద, మంగమ్మ, భాగ్యలక్ష్మి , కురుమూర్తి ల నాయకత్వంలో రుచికరమైన చేప వంటలను రూపొందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి డాక్టర్ లక్ష్మప్ప, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ జివి రమేష్, విజయ డైరీ డిప్యూటీ డైరెక్టర్ సత్యనారాయణ యాదవ్, ఇంచార్జి మేనేజర్లు వ్యాకరణ, ప్రియాంక, ఇతర మత్స్య శాఖ అధికారులు సిబ్బంది వివిధ సహకార సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి: సీఐటీయూ

నవ తెలంగాణ- కందనూలు

నాగర్ కర్నూలు జిల్లా జనరల్ ఆసుపత్రిలో పనిచేస్తున్న శానిటేషన్ సెక్యూరిటీ గార్డులకు పెండింగ్లో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలని జనరల్ ఆస్పత్రి సూపర్డెంట్ డాక్టర్ రఘు గారికి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పొదిల రామయ్య మాట్లాడుతూ దాదాపుగా 35 సంవత్సరాల నుంచి అతి తక్కువ వేతనతో పని చేస్తున్న ఇప్పటివరకు వేతనాల పెంపు విషయంలో ప్రభుత్వం ఏమాత్రం చొరవ చూపలేదని ఆయన విమర్శించారు దాదాపు రెండు నెలలుగా వేతనాలు చెల్లించకుండా కనీసం కార్మికులకు సేఫ్టీ పరికరాలు ఇవ్వకుండా కనీసం ఫినాయిల్ స్ప్రే చేయకుండా ఆసుపత్రిని ఏ విధంగా శుభ్రం చేస్తారని ఆయన అన్నారు కనీస వేతనాల జీవో వచ్చినప్పటికీ 330 పడకల జనరల్ ఆస్పత్రిలో పనిచేస్తున్న సిబ్బందికి జీవో నెంబర్ 60 అమలు చేసి అదనపు సిబ్బందిని పెంచాలని కనీస సౌకర్యాలు కల్పించాలని ఆగస్టులో జీవో అమలు చేసి



వేతనాలు పెంచమని చెబితే ఇద్దరు కాంట్రాక్టర్ల గొడవ మధ్య పది మాసాల వేతనం 16,500 కోల్పోయారని దీని మూలంగా కార్మికులు తీవ్రంగా నష్టపోయారని ఆయన అన్నారు కేవలం 32 మంది సిబ్బందితో 330 పడకల ఆసుపత్రిని ఏ విధంగా శుభ్రం చేస్తారని ఆయన అన్నారు. ఇప్పటికైనా సమస్యను తొందరగా పరిష్కరించే విధంగా అధికారులు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని టెండర్ ప్రక్రియ తొందరగా ముగిసే విధంగా ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకువచ్చి కార్మికులకు రావాల్సిన 16,500 వేతనం వెంటనే వచ్చే విధంగా పెండింగ్లో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలని అదనపు సిబ్బందిని పెంచాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో కార్మికులు బాలకృష్ణమ్మ రాధ శాంతమ్మ బాలమణి అలివేల నిరంజన్ గిరి పాల్గొన్నారు.

- నాగర్ కర్నూలు జిల్లాల్లోని చెరువుల వద్ద కోలాహలం...
- చెరువుల పండగతో గ్రామాల్లో పండగ వాతావరణం
- అపర భగీరథుడు ముఖ్యమంత్రి కేసీఆర్..
- కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్



తాదురులో..

నవ తెలంగాణ- వెల్దండ

నూతన తెలంగాణ రాష్ట్రాన్ని అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అపర భగీరథుడి వలే ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రన్ని పాలిస్తున్నారని కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గురువారం వెల్దండ మండల పరిధిలోని ఆయా గ్రామాలలో చెరువుల పండుగను ఘనంగా నిర్వహించారు. వెల్దండ గ్రామంలోని తుర్క కుంట చెరువు లో నిర్వహించి వంట వార్పు కార్యక్రమానికి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం చెరువుకు ప్రత్యేక పూజలు చేశారు. బతుకమ్మల ను చెరువులో నిమజ్జనం చేశారు. ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ మిషన్ కాకతీయ పథకం ద్వారా రాష్ట్రంలోని అన్ని చెరువులను అభివృద్ధి చెరువులను అభివృద్ధి చేశారని అన్నారు. చెరువుల ద్వారా మత్స్యకారులకు , ముదిరాజులకు ఉపాధి లభిస్తుందన్నారు. చెరువులను అభివృద్ధి చేయడంతో భూగర్భ జలాలు పెరిగి రైతులకు మేలు జరిగిందని అన్నారు. అలాగే మండల పరిధిలోని ఆయా గ్రామాల లో చెరువుల పండగ లు ఘనంగా నిర్వహించారు. చెరువు గట్టు ల మీద యాటలు కోసి గ్రామస్తులకు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, జెడ్పీటీసీ విజిత రెడ్డి ,ఎస్ సి సత్యనారాయణ రెడ్డి, ఈఈ శ్రీకాంత్ , డిఎఓ వేంకటేశ్వర్, ఈఇ తిరుపతయ్య, ఎంపీడీఓ శ్రీనివాస్ , ఎంపివో సునీత, ఏవో మంజుల,మత్యకార జిల్లా డైరెక్టర్ వేంకటయ్య, వ్యవసాయ అధికారులు, పంచాయతి కార్యదర్శులు, ఆశ కార్యకర్తలు బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఎండీ అలీ, యువజన విభాగం అధ్యక్షులు యాదగిరి, రైతులు మల్లయ్య ,బాల్ రాజు ,వెంకటేష్ ముదిరాజ్, దేవేందర్ , రంగయ్య, మల్లేష్ , శేఖర్, రాము, గజిని శ్రీను, శివ,తదితరులు పాల్గొన్నారు.

కందనూలు : నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ఉన్న కేసరి సముద్రం చెరువు వద్ద నిర్వహించిన చెరువుల పండగ కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ ఎస్ మోతిలాల్ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లావ్యాప్తంగా 461 గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చెరువుల పండగ కార్యక్రమానికి అత్యంత ఘనంగా నిర్వహించారు.

తాడూర్ : తాడూరు మండల పరిధిలోని ఘనంగా ఊరోర చెరువుల పండుగలను నిర్వహించారు. చెరువుగట్టు దగ్గరికి బోనాలతో ఊరేమింపుగా బతుకమ్మలతో ఆటపాటలతో తెలంగాణ సంస్కృతిని పెనికిపుచ్చుకునే విధంగా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు ప్రజాప్రతినిధులు ఆప్షన్ నెంబర్స్ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు

ఉప్పునుంతల : ఉప్పునుంతల మండలం లక్ష్మాపూర్ గ్రామంలో గురువారం వెంకటేశ్వర చెరువు దగ్గర మన ఊరు మన చెరువు పండుగ



ఉప్పునుంతలలో..

ఊరురా చెరువుల పండుగ

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది వేడుకలను జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తోంది నాగర్ కర్నూల్ జిల్లా యంత్రాంగం. ఇందులో భాగంగానే గురువారం నాగర్ కర్నూలు జిల్లా గ్రామగ్రామాన చెరువుల పండగ ఘనంగా నిర్వహించారు. మిషన్ కాకతీయ ద్వారా చెరువుల రూపరేఖలు ఎలా మారాయో ప్రజలకు చూపించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ చెరువుల పండగ చేపట్టింది. దీంతో చెరువల వద్ద ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, ప్రజలతో పాటు తమ గ్రామాల్లోని చెరువుల పునరుద్దరణ కోసం చేపట్టిన మిషన్ కాకతీయతో ఎండాకాలంలోనూ చెరువులు నీటికలతో గలగలలాడుతున్నాయని ఆయా గ్రామాల ప్రజలు అధికారులు ప్రజాప్రతినిధులు సందడి చేసారు. చెరువు కట్టల వద్ద మైసమ్మకు పూజలు చేసి బోనాలు, బతుకమ్మతో ప్రజలు పండగ చేసుకున్నారు. గ్రామాల ప్రజలందరూ కట్టలపైనే భోజనాలు చేశారు.



కందనూలులో..

ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి మండల అధికారులు కార్యకర్తలు మహిళలు గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు.

వంగూరు : తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గురువారం 27 గ్రామపంచాయతీలలో ఘనంగా బోనాలు మరియు బతుకమ్మలు వేసి ఊరంతా తిరుగుతూ ఆటల పాటలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి గ్రామ పంచాయతీకి ఒక స్పెషల్ ఆఫీసర్ గా ఉంటూ చూశాను సలహాల మేరకు రంగురంగుల పూలతో బొడ్డెమ్మను తయారుచేసి మహిళలతో ఊరంతా తిరుగుతూ దగ్గరలో ఉన్న చెరువులో వేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ భీమమ్మ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి 10 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా దశాబ్ది వజ్రోత్సవాలను 20 రోజులు ఘనంగా నిర్వహించుకోవాలని అన్నారు. ప్రతి గ్రామ పంచాయతీలో ఉన్న అధికారి ప్రజాప్రతినిధులు సహకరించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో ఆప్షన్ సభ్యులు హమీదు సర్పంచ్ అక్కి లావణ్య మహిళా సంఘం మండల అధ్యక్షురాలు శాంత గణేష్ రావు లాలు యాదవ్ ఎల్లా గౌడ్ తాహసిల్దార్ రాజు నాయక్ ఎంపీడీవో విజయభాస్కర్ ఎంఈఓ శంకర్ నాయక్ పంచాయతీరాజ్ ఏఈ మణిపాల్ వివిధ శాఖల తదితరులు పాల్గొన్నారు.

కొల్లాపూర్ : కొల్లాపూర్ మిషన్ కాకతీయతో మత్స్యకారులు రైతుల కష్టాలు తీరాయని ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి అన్నారు గురువారం తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా కొల్లాపూర్ మండలం సింగోటం గ్రామంలో శ్రీవారి సముద్రంలో ఊరూరా చెరువుల పండుగ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. మిషన్ కాకతీయ ద్వార చెరువులలో పూడిక తీసి, కట్టలను పటిష్ట పరిచి తూములను,కాలువలను , మరమ్మతులు చేసినందుకే ఈరోజు నియోజకవర్గంలోని అన్ని చెరువులు నిండుకుండల్లా మారాయని రైతన్నలకు వెన్ను దన్నుగా మూడు పంటల పంటకై సాగునీరు అందిస్తున్నాయని అన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గ్రామాలలో వలసలు లేవని, వేరే రాష్ట్రం నుంచి తెలంగాణకు పని కోసం వస్తున్నారని అన్నారు.కొల్లాపూర్ నియోజకవర్గంలో విరివిగా లైనంతగా మిని లిఫ్ట్ లు ఏర్పాటు చేసి సాగునీరు అందిస్తున్నామని తెలిపారు. సింగోటం గ్రామంలోని శ్రీవారి సముద్రం రిజర్వాయర్ మరమ్మత్తు పనులకు గాను 93.50 లక్షల రూపాయలు తెలంగాణ ప్రభుత్వం మంజూరు చేసిందని మరమ్మతు పనులను త్వరలో చేపట్టి ఆధునీకరించడం జరుగుతుందని తెలిపారు. శ్రీవారి సముద్రం గతంలో ఏడు సంవత్సరాలు ఒకసారి నిండేదని ఇప్పుడు నిండుకుండలా కళకళలాడుతుందని



వంగూరులో..

అన్నారు. ఎమ్మెల్యే నిధుల నుండి 75 లక్షల రూపాయల తో మత్స్యకారులకు లైవ్ జాకెట్లు స్పీడ్ బోట్లు , ఫైబర్ పుట్టిల్లు త్వరలో అందజేస్తారని తెలిపారు. ప్రభుత్వం నీలి విప్లవం ద్వారా చెరువులలో చేప పిల్లలను వదిలిందని, మత్స్య సంపద గణనీయంగా పెరిగిందని అన్నారు. 10 లక్షల తో ఫిష్ మార్కెట్ యార్డు మంజూరు చేసుకున్నామని త్వరలో పనులు ప్రారంభం అయితాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రజాప్రతినిధులు, అధికారులు, మత్స్య కారులు, నాయకులు,రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

తిమ్మాజిపేట : మత్స్యకారుల ఆదాయాన్ని గణనీయంగా పెంచిన ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని ఎంపీపీ రవీంద్రనాథ్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మత్స్యశాఖ దినోత్సవం గురువారం మండలంలోని వివిధ గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. తిమ్మాజిపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపీపీ రవీంద్రనాథ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా మార్కెట్ డైరెక్టర్ కవిత ఎంపీటీసీ లీలావతి మహిళలతో కలిసి బతుకమ్మలు నెత్తిన పెట్టుకొని రచ్చబండ వద్దకు ర్యాలీగా వచ్చారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గడిచిన తొమ్మిది ఏళ్లలో మత్స్యశాఖ సాధించిన పురోగతి ముదిరాజ్ లకు వివరించారు. చేప పిల్లల పంపిణీ విషయంలో ప్రభుత్వం పూర్తిస్థాయి రాయితీలు అందిస్తూ వారి అభివృద్ధికి తోడ్పడుతుందన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన నుండి నేటి వరకు మత్స్యశాఖ సాధించిన అభివృద్ధిని వివరించారు. ముదిరాజ్ సోదర సోదరీమణులకు నిరుద్యోగ అవకాశ కల్పనలో భాగంగా మొబైల్ వాహనాలు సరఫరా చేసి వారికి ఒక జీవన భృతి కల్పించిన మొదటి రాష్ట్రం తెలంగాణ అన్నారు. మత్స్యశాఖ అభివృద్ధి కి ఇప్పటి వరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెయ్యి కోట్లు ఖర్చు చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కరుణశ్రీ గ్రామ సర్పంచ్ వేణుగోపాల్ గౌడ్ పంచాయతీ కార్యదర్శి రాఘవేందర్ ఉప సర్పంచ్ ఇబ్రహీం టిఆర్ఎస్ నాయకులు లింగం సైఫద్దీన్ నాగయ్య హన్మంత్ వెంకటయ్య ముదిరాజ్ సంఘం నాయకులు గ్రామ ప్రజలు ఉన్నారు.

వంగూరు: తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గురువారం 27 గ్రామపంచాయతీలలో ఘనంగా బోనాల బతుకమ్మలు వేసి ఊరంతా తిరుగుతూ ఆటల పాటలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి గ్రామ పంచాయతీకి ఒక స్పెషల్ ఆఫీసర్ గా ఉంటూ చూశాను సలహాల మేరకు రంగురంగుల పూలతో బొడ్డెమ్మను తయారుచేసి మహిళలతో ఊరంతా తిరుగుతూ దగ్గరలో ఉన్న చెరువులో వేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ భీమమ్మ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి 10 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా దశాబ్ది వజ్రోత్సవాలను 20 రోజులు ఘనంగా నిర్వహించుకోవాలని అన్నారు. ప్రతి గ్రామ పంచాయతీలో ఉన్న అధికారి ప్రజాప్రతినిధులు సహకరించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో ఆప్షన్ సభ్యులు హమీదు సర్పంచ్ అక్కి లావణ్య మహిళా సంఘం మండల అధ్యక్షురాలు శాంత గణేష్ రావు లాలు యాదవ్ ఎల్లా గౌడ్ తాహసిల్దార్ రాజు నాయక్ ఎంపీడీవో విజయభాస్కర్ ఎంఈఓ శంకర్ నాయక్ పంచాయతీరాజ్ ఏఈ మణిపాల్ వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



కొల్లాపూర్‌లో..

వాల్మీకి విగ్రహావిష్కరణలో ఎమ్మెల్యే



గట్టు : మండలంలోని చమన్‌ఖాన్ దొడ్డిలో వాల్మీకి, కనకదాసు విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమానికి గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వాల్మీకి, కనక దాసు విగ్రహాలను ఆవిష్కరించి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సర్పంచ్, వాల్మీకి, కురవ సంఘం నాయకులు ఎమ్మెల్యేని శాలువా తో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆదికవి వాల్మీకి మహర్షి రామాయణం రచించి ప్రపంచానికి తెలియజేశారన్నారు. వాల్మీకి, కనక దాసు విగ్రహాలను ఏర్పాటు చేయడం తో గ్రామంలో పండగ వాతావరణం నెలకొందన్నారు. వాల్మీకి మహర్షి జయంతిని ప్రభుత్వ పండుగ గుర్తించి అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో అన్ని సంస్థలలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కనకదాసు జయంతి వేడుకలను ప్రభుత్వం తరఫున నిర్వహించే విధంగా కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వినియోగదారుల ఫోరం చైర్మన్ గట్టు తిమ్మప్ప, జిల్లా గ్రంథాలయ చైర్మన్ జంబు రామన్ గౌడ, ఎంపీపీ విజయ్, చైర్మన్ వెంకటేష్, గట్టు మండలం అధ్యక్షుడు రామకృష్ణ రెడ్డి, సర్పంచ్, బీఆర్ఎస్ నాయకులు బజారి, రామకృష్ణ నాయుడు, యూత్ మండల అధ్యక్షుడు సంతోష్, వాల్మీకి సంఘం నాయకులు, కురవ సంఘం నాయకులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

రాజీ మార్గం.. రాజమార్గం : ఎస్సై



ధరూర్ : రాజీ మార్గం రాజమార్గం అని ఎస్సై శేఖర్ రెడ్డి అన్నారు. గురువారం ఆయన స్థానిక పోలీస్ స్టేషన్లో లోక్ అదాలత్ కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండల ప్రజలు కేసుల పేరుతో ఏండ్ల పాటు కోర్టుల చుట్టూ తిరిగే కక్షిదారుల పాలిట లోక్ అదాలత్ వరం అని అన్నారు. లోక్ అదాలత్ తో అప్పీలు లేని పరిష్కారమని, ఇరు వర్గాల అంగీకారంతోనే శాశ్వత పరిష్కారాలు లభిస్తాయని తెలిపారు. 10వ తేదీ వరకు కేసులు రాజీ చేసుకునే అవకాశం ఉంటుందని ఎస్ఐ తెలిపారు. సివిల్, క్రిమినల్ కేసులతో పాటు, ప్రీ లిటిగేషన్ కేసుల్లోనూ ఇరువర్గాలకు రాజీ కుదిర్చి శాశ్వత పరిష్కారాన్ని చూపెడుతుందని అన్నారు. చిన్నపాటి గొడవల నుంచి ఆర్థిక లావాదేవీలు, బీమా, భూ వివాదాలు, డ్రంకెన్ డ్రైవ్, అత్తింటి వేధింపులు, మనోవర్తి, చట్టరీత్యా రాజకీయ కేసుల్లో పైసా ఖర్చు లేకుండా న్యాయం జరిగే న్యాయమూర్తులు పరిష్కారాలు మార్గాలను చూపెడతారని అన్నారు. లోక్ అదాలత్ లో ఒక్కసారి కేసు పరిష్కారమైతే మరోసారి అదే కేసు విషయంపై కోర్టు మెట్లు ఎక్కే అవసరం లేకపోడం తో రోజురోజుకు ఆదరణ పెరుగుతున్నదని పేర్కొన్నారు.

సీఎం బహిరంగ సభకు భారీగా తరలిరండి



ధరూర్ : స్థానిక గద్వాల శాసన సభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సూచన మేరకు ఈ నెల 12న జరిగే సీఎం బహిరంగ సభకు భారీ సంఖ్యలో ప్రజలు తరలిరావాలని బీ ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు డీ.ఆర్ విజయ్, వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి , జంపల్లి వేంకటేశ్వర్ రెడ్డి, పిలుపునిచ్చారు. గురువారం ధరూర్ మండలంలోని ర్యాలంపాడు, మర్లబీడు, చెన్న రెడ్డి పల్లి,ఓబులోనిపల్లి, బురెడ్డి పల్లి,మన్నపూరం, గ్రామాలలో పర్యటించి గోడ పత్రికలను విడుదల చేశారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరిస్తూ సీఎం సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూత్ మండల అధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి, సర్పంచ్‌లు తిమ్మప్ప, శ్రీరాములు, నాగన్న, విజయ్ రెడ్డి, దర్సెళ్ళి, రఘు, రాజశేఖర్, తిమ్మ రెడ్డి, రంగస్వామి, రఫీ, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఊరూరా చెరువుల పండుగ





ధరూర్ : తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండలంలోని ఓబులోనిపల్లి గ్రామంలో గురువారం చెరువుల పండుగ సాంస్కృతిక హేల, చెరువు కట్టలపై భోజన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో బతుకమ్మ సంబురాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ నేడు నిండు కుండల్లా చెరువులు కళకళలాడుతున్నాయన్నారు. సీఎం కేసీఆర్ చేపట్టిన మిషన్ కాకతీయతో చెరువుల పునర్జీవం అందుకే మన మిషన్ కాకతీయ దేశానికే ఆదర్శం అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగన్న, పంచాయతీ కార్యదర్శి జీసన్, మాజీ ఎంపీటీసీ బీంరెడ్డి, వీరేష్, గోవిందు, చిన్న గోవిందు, మల్లన్న, పెద్దగోవిందు, జాఫర్, నాయకులు పాల్గొన్నారు.

ఊట్కూర్ : తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవంలో భాగంగా నీటి పారుదల ఆయకట్టు అభివృద్ధి శాఖ వారి ఆధ్వర్యంలో మండలంలోని గ్రామాలలో ఊరూరా చెరువుల పండుగను ఘనంగా మండలంలోని ప్రజాప్రతినిధులు గ్రామ పెద్దలు ప్రజలు రైతులు పాల్గొని ఘనంగా నిర్వహించారు.

నేడు మక్తల్‌లో చెక్కుల పంపిణీ

కృష్ణ : మండలానికి చెందిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమం శుక్రవారం జరుగుతుందని కృష్ణ తాహసీల్దార్ వై. రమేష్ తెలిపారు. గురువారం మండల కేంద్రంలో విలేకరులతో తాహసీల్దార్ వై రమేష్ మాట్లాడుతూ మక్తల్ పట్టణంలోని రవి కన్వెన్షన్ హాల్ లో ఉదయం 10 గంటలకు ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి చేతుల మీదుగా అర్హులైన లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. అరులైన లబ్ధిదారులు వచ్చి తమతమ చెక్కులను పొందాలని కోరారు.

లక్కీడీప్ ద్వారా విద్యార్థుల ఎంపిక : కలెక్టర్



ధరూర్ : గిరిజన సంక్షేమ శాఖ ద్వారా 2023-24 విద్యా సంవత్సరానికి గాను బెస్ట్ అవైలబుల్ పాఠశాలల్లో విద్యార్థులను ఎంపిక చేయడమైనదని అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్ తెలిపారు. గురువారం జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో లక్కీ డీప్ ద్వారా విద్యార్థులను ఎంపిక చేసినట్లు వివరించారు. 3,5,8 వ తరగతులలో విద్యార్థులకు సంబంధించి మొత్తం 49 అప్లికేషన్లకు గాను పది మందిని ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. 3 తరగతిలో 1.ఎస్ అక్షిత. 2.కే ప్రీతీ. 3.ఎం రాహుల్ నాయక్. 4.కే యోగేష్. 5. ఎం తౌరియా. 6. వై లక్కీ. ఐదవ తరగతిలో. 1.కే శివ శంకర్ నాయక్. 2. కే పవిత్ర. 8వ తరగతిలో. 1.ఎం గణేష్ నాయక్. 2.ఇందు, ఎంపికయ్యారు. మొత్తం 10 సీట్ల గాను 9గిరిజన, ఒకటి ఎరుకలి సామాజిక వర్గానికి కి కేటాయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈవో సిరాజుద్దీన్, ఏం పవన్ కుమార్ , హెచ్ డబ్ల్యూ ఓ ఎండీ ఇమ్రాన్, రాజశేఖర్, జూనియర్ అసిస్టెంట్ , కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

యుద్ధ ప్రాతిపదికన ఏర్పాట్లు చేపట్టాలి

- కలెక్టర్ వల్లూరు క్రాంతి

ధరూర్ : జిల్లా లో రూ. 52 కోట్ల నిధులతో నిర్మించిన సమీకృత భవన సముదాయ ప్రారంభోత్సవానికి యుద్ధ ప్రాతిపదికన ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి అధికారులను ఆదేశించారు. గురువారం ఎస్పీ , అదనపు కలెక్టర్ , జిల్లా అధికారులతో కలిసి నూతన సమీకృత భవనాన్ని పరిశీలించారు. అన్ని విభాగాలను తనిఖీ చేసి పూర్తి స్థాయిలో అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. 12న నూతన సమీకృత భవనాన్ని రాష్ట్ర ముఖ్య మంత్రి ప్రారంభించేందుకు విచ్చేస్తున్నందున సమావేశపు హాల్, కలెక్టర్ చాంబర్, కాన్ఫరెన్స్ హాల్ ఏర్పాట్లు యాంటి రూమ్ లను పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని, కలెక్టర్ చాంబర్‌లో ఇతర ముఖ్య విభాగాలలో పూజా, శిలాఫలకాల





ఏర్పాటు , స్వాగత ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. భవనం లోపల రావడానికి రెడ్, గ్రీన్ కార్పెట్లు వేయాలని, మినీ ప్లాంటేషన్ చేయాలనీ, తదితర సౌకర్యాలు కల్పించాలని అన్నారు. ఐడీ ఓసీ భవనానికి ఇరు ప్రక్కల ప్లాంటేషన్ ఏర్పాటు చేయాలన్నారు. కలెక్టర్ చాంబర్లో కూర్చోవడానికి వీలుగా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. రికార్డు రూమ్ నందు ఎల్ ఈ డీ స్క్రీన్ ఏర్పాటు చేసి ప్రెస్‌కు ఏర్పాటు చేయాలని, డీపీఆర్ఓను ఆదేశించారు. అలాగే భోజన ఏర్పాట్లు , తాగునీరు తదితర పనులు పూర్తి చేయాలన్నారు. అనంతరం ఎస్పీ కార్యాలయాన్ని ఎస్పీ సృజనతో కలిసి పరిశీలించారు. హెలిప్యాడ్ స్థలాన్ని పరిశీలించి బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రాములు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు , జిల్లా అధికారులు పాల్గొన్నారు.

పూడూరు, ఎర్రవల్లి సమీపంలో..

రాజుల కాలం నాటి "దొరబావి"

ధరూర్ : జోగులాంబ గద్వాల జిల్లా పూడూరు రాజధానిగా పరిపాలన కొనసాగించిన సంస్థన రాజులు ఎర్రవల్లి గ్రామ సమీపంలోని దొర బావి తవ్వించారు. నాటి కాలంలో ప్రయాణికులు కాలినడక సాగించే క్రమంలో దాహం వేస్తే బావినీళు తాగి సేదతీరే విదంగా అందంగా బావి అకృతి తీర్చిద్దిదారు. ఇప్పుడు ఆ బావి పాడుబడి చూడడానికి బీతిల్లి పోతుంది. నిత్యం ఆ దారి గుండా ప్రయాణించే పూడూరు సంస్థాన రాజులు, ప్రజలు మంచినీళ్ల తాగడానికి దొర బావిగా నామకరణం చేస్తూ తవ్వించినట్లు చరిత్ర చెబుతుంది. చరిత్ర కల్గిన బావులను పునరుద్ధరణ చేసి ప్రజలకు నాటి చరిత్ర గుర్తులుగా మనుగడ లోకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉంది. లింగమ్మ బావి, చొక్కమ్మ బావు లకు ముందుగానే దొరబావిని తవ్వారు, గద్వాల పట్టణంలో ఉన్న బావిలో భాగంగా దొరబావి, ఎంతోకొంత నవీకరించి దాని చారిత్రక నేపథ్యం చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.. నాటి మహనీయులు సమాజం కోసం ఏర్పాటు చేసిన వాటిని వారి జ్ఞాపకాలుగా భద్ర



పరుచుకోవాలసిన అవసరం ఉంది. లింగమ్మ బావి, చొక్క మ్మ బావి లను అభివృద్ధి పరిచిన విధంగా, ఎంతో చారిత్రికత కలిగిన ఈ దొరబావిని కూడా అభివృద్ధి పరచి, అందంగా తీర్చిదిద్దాలని పూడూరు , ఎర్రవల్లి గ్రామాల ప్రజలు కోరు తున్నారు. ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి , కలెక్టర్ స్పం దించి గద్వాల పట్టణంలో ఉన్నటువంటి లింగం బావి, చొక్కంబావి లాగానే ఈ పుడూరు ఎర్రవల్లి గ్రా మ సమీపంలో గల దొరబావి రూపు రేఖలు మా ర్చి అందంగా తీర్చిదిద్దాలనిఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

గుంతలమయంగా రోడ్డు

- చిన్నపాటి వర్షానికి గోతుల్లో నిలుస్తున్న నీరు
- ఇబ్బందులలో వాహనదారులు
- గోతులను పూడ్చాలని స్థానికుల వేడుకోలు

ధరూరు : జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో అంబేద్కర్ చౌక్ నుంచి రెండవ రైల్వే గేట్ కి వెళ్లే ప్రధాన రోడ్డు పంచాయతీరాజ్ కార్యాలయం ముందు రోడ్డు చాలా కాలంగా గుంతలమయంగా మారింది. గురువారం కురిసిన భారీ వర్షానికి గుంతల్లోకి నీరుచేరింది. దీంతో ఈ దారి గుండా వచ్చి పోయే వాహనాలకు ఎక్కడ గుంతలు ఉన్నాయో, ఎక్కడ గుంతలు లేవో తెలియని పరిస్థితి నెలకొంది. పలు సందర్భాల్లో వాహనదారుల కింద పడ్డ సందర్భాలు లేకపోలేదు. సంబంధిత ఆర్ అండ్ బీ, మున్సిపాలిటీ అధికారులు స్పందించి రోడ్డుపై ఏర్పడిన గుంతలను పూడ్చి వేయాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. అంబేద్కర్ చౌక్ నుంచి బీరెల్లి చౌరస్తా వరకు రోడ్డు గుంతల మయంగా మారింది.



మండలంలో విద్యాభివృద్ధి జరగాలి : ఎమ్మెల్యే

కృష్ణ : మండలంలో అన్ని రకాల అభివృద్ధి జరగాలని మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఈరన్న గౌడ మాలిపాటిల్ మెమోరియల్ ఎడ్యుకేషన్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు శివరాజ్ పాటల్ నిర్మించినా జ్ఞాన సంగమ ప్రాథమిక ఇంగ్లీష్ మీడియం పాఠశాలను స్వామిజీల సమక్షంలో ప్రారంభించి ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలో విద్యాభివృద్ధి చెందాలంటే ఎల్లవేళలో తన సహాయ, సహకారాలు అందిస్తానని విద్యా దాతలు ఇటువంటి విద్యాసంస్థలు నెలకొల్పి గ్రామీణ ప్రాంత పేదలకు విద్యాదానం చేయాలని అన్నారు, ఈ విద్య, చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పేద విద్యార్థులకు అనుకూలంగా ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా ట్రస్ట్ అధ్యక్షులు శివరాజ్ పాటిల్ మాట్లాడుతూ మండలంలోని గ్రామీణ ప్రాంత తల్లిదండ్రులు లేని విద్యార్థులకు ఉచిత విద్యను అందిస్తామని మక్తల్, నారాయణపేట, రాయచూరు సు



దూర ప్రాంతాల్లో చదువుతున్న విద్యార్థులకు మండలంలోనే కార్పొరేట్ విద్య అందిస్తామని అన్నారు. వివిధ సంస్థలు నర్సరీ నుంచి ఏడో తరగతి వరకు ఉంటుందని, ముందున్న రోజులలో ఇంకా విస్తరిస్తామని తెలిపారు. ఈ సంస్థ అభివృద్ధి జరగాలంటే అందరి సహకారం ఉండాలని కోరారు. ఈ సందర్భంగా వచ్చిన జనాలకు హాస్య, మనో రంజన కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్ర మంలో వివిధ మఠల స్వామిజీలు, కర్ణాటక గురు మిట్కల్ ఎమ్మెల్యే శరణు గౌడ, జెడ్పీటీసీ అంజనమ్మ పాటిల్, ఎంపీపీ పూర్ణిమ పాటల్, తాహసీల్దార్ వై రమేష్, సర్పంచులు, ఎంపీటీసీలు, రైతులు పాల్గొన్నారు.

ఆలయంలో చోరీ..

అలంపూర్ : అలంపూర్ పట్టణంలోని మబ్బుమట్టం అనే ఆలయంలోని శివలింగాన్ని దొంగలు ఎత్తుకు వెళ్లిన ఘటన చోటుచేసుకుంది. గురువారం ఇందుకు సంబంధించిన వివరాలను ఎస్ఐ మహేందర్ విలేకరులకు వెల్లడించారు. మబ్బు మఠంలో దాదాపు జనవరి చివరి వారంలో గుప్తనిధుల కోసం తవ్వకాలు నిర్వహించారని, ఆలయంలోని శివలింగాన్ని నిందితులు ఎత్తుకు వెళ్లి, హైదరాబాద్ కు చెందిన మోహన్ రావు అనే వ్యక్తికి విక్రయించేందుకు ఒప్పందం కుదుర్చుకున్నారని తెలిపారు. ఏర్వపౌర్ణమి రోజున పూజలు నిర్వహించేందుకు ఆలయానికి వెళ్లిన నాగమల్లయ్య శివలింగం అపహరణకు గురైనట్టు గుర్తించి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారని తెలిపారు. ఆయన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేయగా మబ్బు మఠం లోని శివలింగాన్ని నందికొట్కూరు కు చెందిన నలుగురు నిందితులు డేరంబుల హర్ష, త్రిపాటి శేఖర్, నల్లబోతుల కాశీం,



హనుమంతు, వీరి మిత్రులు ఆత్మకూర్‌కి చెందిన రామలింగం, వెంకటేశ్వర్లు,ఆంజనేయులు, రామకృష్ణలు శివలింగాలన్ని ఎత్తుకెళ్లినట్టు గుర్తించామన్నారు. శివలింగాన్ని, తవ్వకాలకు వినియోగించిన రాడ్లను, మోటార్ సైకిల్‌ను స్వాధీనం చేసుకొని, నిందితులను రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు.

స్థల పరిశీలన



ధరూరు : గద్వాల జిల్లా కేంద్రంలోని అయిజ రోడ్డు సమీపంలో మార్కెట్ యార్డ్ గంజి వెనకాల భాగంలో ఈ నెల 12న సీఎం గద్వాల నియోజకవర్గ పర్యటనలో భాగంగా నిర్వహించే భారీ బహిరంగ సభ ప్రాంగణాన్ని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి గురువారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బీ.ఎస్ కేశవ్, ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్ జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షుడు చెన్నయ్య, జెడ్పీటీసీలు రాజశేఖర్ ప్రభాకర్, చైర్మన్ తిమ్మారెడ్డి, కౌన్సిలర్ శ్రీను, సర్పంచ్ మహబూబ్, నాయకులు, కార్యకర్తలు , యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నూతన గృహప్రవేశంలో ప్రజాప్రతినిధులు



గట్టు : మండలంలోని మాచర్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వరలక్ష్మి వెంకటస్వామిగౌడ్ నూతన గృహప్రవేశానికి అల్లంపూర్ మాజీ ఎమ్మెల్యే , ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్ , మాజీ మంత్రి డీకే అరుణ , జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ సరిత తిరుపతయ్య , గద్వాల మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీధర్ గౌడ్ , ఎంపీపీ విజయ్ కుమార్ , జెడ్పీటీసీ రాజశేఖర్, అయిజ మండల కాంగ్రెస్ అధ్యక్షులు జయన్న, జిల్లా కార్యదర్శి రాజు, రవీందర్,వడ్డేపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, ఇటిక్యాల మండలం కాంగ్రెస్ అధ్యక్షులు రుక్మానందరెడ్డి, జోగులాంబ గద్వాల్ జిల్లా సెక్రెటరీ రామాపురం జగన్ గౌడ్, పచ్చర్ల కుమార్, రాజోలి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సంధ్య బాబు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే తనయుడు



ధరూరు : గద్వాల నియోజకవర్గం,మండలంలోని వివిధ గ్రామాల్లోగద్వాల పట్టణంలోని పలు ఫంక్షన్ హాల్‌లో గురువారం జరిగిన పలు వివాహ వేడుకల్లో గద్వాల ఎమ్మెల్యే తనయుడు బండ్ల సాయి సాకేత్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను అక్షింతలు వేసి శుభాకాంక్షలు తెలిపారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కృష్ణ కుమార్ రెడ్డి నూతన వధూవరులకు కానుక అందజేశారు.

గృహప్రవేశంలో నాయకులు



ధరూర్ : గద్వాల జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ పరిధిలోని 3వ వా ర్డుకు చెందిన బీఆర్ఎస్ నాయకులు తెలుగు రాముడు సబ్ స్టేషన్ సమీపంలో మంజునాథ నూతన గృహప్రవేశాలు గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ బీ ఎస్.కేశవ్ , కౌన్సిలర్ మురళి ,నాగరాజు , పూడూర్ కృష్ణ , బీఆర్ఎస్ నాయకులు నాగులుయాదవ్, కోటేష్ , భగీరథ , వంశీ, బీ. శంకర్, రామకృష్ణ , వీరేష్, వడ్డేకృష్ణ , యూత్ సభ్యులు పాల్గొన్నారు.